www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 21 | బుధవారం, 10 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 21 | WEDNSDAY, JUNE 10, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## భావితరాల ఆకాంక్షలకు అనుగుణంగానే అడుగులు

- స్థిరమైన, పర్యావరణహిత పారిశ్రామికవృద్ధికి ప్రాధాన్యం
- పారిశ్రామికవేత్తలు రాష్ట్ర ప్రగతిలో కీలక భాగస్వాములు
- 'ఎఫ్ టీసీసీఐ ఎక్స్ లెన్స్ అవార్డ్స్–2026' ప్రదానోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు




2 లో..



పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో

## అభివృద్ధి శూన్యం

- పేదల ఆశలు నెరేవరుస్తున్నది కేవలం ప్రజా ప్రభుత్వమే
- అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**భద్రాద్రి కొత్తగూడెం, (వార్త వేదిక సూర్య)-జూన్9:**

గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేవి లేదని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదవాడి ఆశలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులను ఎంపీ మిగతా 2లో..

ఆడబిడ్డలతో పెట్టుకుంటే

# అధికారంలో ఉంటారా?

**అందుకే కొందరు ఫాంహౌజ్‌కు పరిమితమయ్యారు**

- మహిళా సాధికారతకు మరో అడుగు
- మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ
- ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు పెద్దపీట
- వారిని కోటీశ్వరులను చేసే పనిలో వెనకడుగు లేదు
- మహిళల స్ఫూర్తితోనే తమ ప్రజాపాలన సాగుతోంది
- కెసిఆర్ హయాంలో మంత్రి పదవులు కూడా ఇవ్వలేదు
- బిజెపి కనీసం మహిళకు అధ్యక్ష పదవి ఇవ్వలేదు
- పరేడ్ గ్రౌండ్స్ సభలో సిఎం రేవంత్ రెడ్డి
- మహిళలు ఎదుగుతుంటే ఓర్వలేని బిఆరఎస్
- ఫ్రీ బస్సు తీసుకోస్తే కళ్లల్లో నిప్పులు పోసుకున్నారు
- మంత్రి సీతక్క ఘాటు విమర్శలు






**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 9:**

మహిళా సాధికారతకు తమ సర్కార్ మరో కీలక అడుగు వేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం.. మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ చేస్తున్నామని ఉద్ఘాటించారు. మహిళా శక్తి పథకం కింద 553 బస్సులు పంపిణీ చేశామని వ్యాఖ్యానించారు. మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ అని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో బస్సులను సీఎం ప్రారంభించి ప్రసంగించారు. దేశానికి తొలి మహిళా రాష్ట్రపతిని అందించింది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బీజేపీ అధ్యక్ష పదవిని ఒక్కసారైనా మహిళకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు. మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలోని తొలి ఐదేళ్లలో ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదవులు ఇచ్చామని ప్రస్తావించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు. మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. మహిళా సంఘాల్లో 67 లక్షల మంది ఆడబిడ్డలు ఉన్నారని తెలిపారు. ఆడబిడ్డలతో పెట్టుకుంటే అధికారంలో ఉంటారా? అని ప్రశ్నించారు. తమ అక్కలు పెట్టిన వాతలతోనే కొందరు ఫామ్‌హౌస్‌లో పండుకున్నారని విమర్శించారు. ఉచిత బస్సుతో స్కూళ్లలో ఆడపిల్లల డ్రాపౌట్స్ తగ్గాయని అన్నారు. ఉచిత బస్సు పథకం కోసం రూ.10 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. కడుపు నిండా విషం పెట్టుకుని ఉచిత బస్సు పథ కం ఆపాలని కొంతమంది చూశారని ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టి రోడ్డుపైకి పంపారని సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహించారు. 27 వేల స్కూళ్ల నిర్వహణ బాధ్యత కూడా ఆడబిడ్డలకు అప్పగించామని తెలిపారు. మిడ్ డే మిల్ పథకం సరుకులు కూడా మహిళలే సరఫరా చేస్తున్నారని వెల్లడించారు. పెట్రోల్ బంకుల నిర్వహణ అప్ప గించడంతో లక్షలు సంపాదిస్తున్నారని చెప్పుకొచ్చారు. 8 వేల స్త్రీ శక్తి భవనాలు ఒకేసారి పూర్తిచేస్తామని అన్నారు. కార్పొరేట్ ఆఫీస్‌ల కంటే మిన్నగా స్త్రీ శక్తి భవనాలు ఉంటాయని వివరించారు. హైటెక్ సిటీ దగ్గర మహిళలకు రూ.1000 కోట్ల భూమి కేటాయించామని ప్ర స్తావించారు. 106 స్టాల్స్‌తో అంతర్జాతీయస్థాయి మిగతా 2లో..

ధాన్యం కొనుగోళ్లపై కేంద్రం

# తిరకాసు

- మరోమారు కేంద్రానికి లేఖ రాస్తా
- 8 లక్షల మేట్రిక్ టన్నుల మొక్క జొన్న కొనుగోలు
- హమాలీల కొరత కూడా సేకరణలో అడ్డంకి
- ధాన్యం సేకరణలో ప్రతిపక్షాల విమర్శలు అర్థరహితం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాధ్యతారహి విమర్శలు
- మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టకుపోతాయన్న ఎన్‌డీఎస్ఏ
- మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి




**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 9:**

తెలంగాణ రాష్ట్రంలోని వడ్లకు ఇతర రాష్ట్రాల్లో డిమాండ్ లేదని పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అందుకే ఈ వడ్లను కేంద్రం కొనుగోలు చేయడానికి సుముఖంగా లేదన్నారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో పండించిన 75 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయాలని మిగతా 2లో..

# ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తున్నాం

- ధనిక రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేసిన బీఆరఎస్
- పేదలకు సన్నబియ్యం ఇవ్వాలని బీఆరఎస్ ఆలోచించలేదు
- ఇచ్చిన హామీ మేరకు ఇప్పటి వరకు 76వేల ప్రభుత్వ ఉద్యోగాల కల్పన
- తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొంటున్న ఘనత మాదే
- జనగామ జిల్లా పర్యటనలో డిపూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

**జనగామ, (వార్త వేదిక సూర్య)-జూన్ 9:**

ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర మంత్రివర్గం 18 గంటలు పని చేస్తుంటే.. బీఆరఎస్ నేత హరీశ్ రావు ఏదో ఒక అభాండం వేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే అంతా ఖాళీ చేసిపోయారని మండిపడ్డారు. బీఆరఎస్ నేతలు రాష్ట్రాన్ని దోపిడీ చేశారన్నారు. పేదలకు చెందాల్సిన సొమ్మును బీఆరఎస్ దోచుకుందని ఆరోపించారు. మంగళవారం నాడు జిల్లా



లోని చిల్పూర్ మండలం పల్లగుట్టలో పర్యటించిన భట్టి.. 33/11కెవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు పేదలకు సన్నబియ్యం ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి, సంక్షేమం ఆపడం లేదని డిప్యూటీ సీఎం వెల్లడించారు. 76 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కేంద్ర ప్రభుత్వం మిగతా 2లో..

ఆర్అండ్‌బిలో

# అవినీతి అనకొండ

- ఆర్అండ్‌బీ ఈఎన్‌సీ మోహన్ నాయక్ ఇంట్లో సోదాలు
- భారీగా బంగారం, నగదు, ఆస్తులు గుర్తించిన ఏసిబి
- కిలో బంగారం, 60 లక్షల నగదు స్వాధీనం
- మోహన్ నాయక్ ఆస్తులు వందకోట్లకు పైగానే ఉంటాయని అంచనా?

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 9:**



ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణల నేపథ్యంలో రోడ్లు మరియు భవనాల శాఖ (ఆరఅండ్‌బీ) ఈఎన్‌సీ మోహన్ నాయక్ నివాసంతో పాటు ఆయనకు సంబంధించిన పలు ప్రాంతాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు విస్తృత స్థాయిలో సోదాలు చేపట్టారు. మిగతా 2లో..








## రాజధానిలో తొలకరి బీభత్సం

2 లో..

- ఉరుములు, మెరుపులతో నగరాన్ని కుమ్మేసిన భారీ వర్షం
- ఎప్పటిలాగే లోతట్టు ప్రాంతాలు జలమయం
- కొన్నిచోట్ల మోటార్లతో ఎత్తిపోసిన హైడ్రా
- భారీగా ట్రాఫిక్ జామ్.. గంటల తరబడి ట్రాఫిక్‌లోనే వాహనదారులు
- నైరుతి ఆగమనంతో మరో మూడు రోజులు భారీ వర్ష సూచన
- అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
బుధవారం 10 జూన్, 2026
సంపుటి: 2 | సంచిక: 21
Follow:

## పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

(మొదటి పేజీ తరువాయి)

రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామని, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్ , డైట్ ఛార్జీల పెంపు వంటి నిర్ణయాలతో ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదవాడి ఆత్మగౌరవం కోసం రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మం జూరు చేశామని, అందులో కేవలం అశ్వారా వుపేట నియోజకవర్గానికే నాలుగు వేల ఇళ్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. చివరి పేదవాడి వరకూ లబ్ది చేకూరుస్తామని చెప్తూ, భూమి లేని పేద ఆడబిడ్డల కోసం ఐదెకరాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏర్పాటు చేస్తు న్నామని వివరించారు. నాడు కేవలం పింక్ కలర్ పార్టీ వారికి మాత్రమే అందిన లబ్ది, నేడు ప్రతి పేదవాడికి చేరుతోందని విమర్శిం చారు. విద్యా వ్యవస్థలో మార్పుల గురించి ప్రస్తావిస్తూ అశ్వారావుపేటలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తు న్నామని, ఇక్కడ కులమతాలకు, పేద ధనిక తారతమ్యం లేకుండా సుమారు 2300 మం ది విద్యార్థులు చదువుకుంటారని చెప్పారు. దీనితో పాటు త్వరలోనే ఇక్కడ అడ్వాన్స్‌డ్ టెక్నికల్ సెంటర్‌ను కూడా తీసుకురానున్న ట్లు ప్రకటించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికా రం లోకి వచ్చిన వెంటనే అశ్వారావుపేటకు వంద పడకల ఆసుపత్రిని, నర్సింగ్ కాలేజీని మం జూరు చేసినట్లు మంత్రి గుర్తుచేశారు. స్థాని కంగా కొమురం భీమ్ అర్బన్ పార్క్ ప్రారం భం, పూసుకుంట కొండ రెడ్ల కోసం నిర్మించి న ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది ము మ్మాటికీ పేదవాడి ప్రభుత్వమని, భవిష్యత్తు లో ప్రజలందరి ఆకాంక్షలను నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హావి ఇచ్చా రు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికా రులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## భావితరాల ఆకాంక్షలకు అనుగుణంగానే అడుగులు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) జూన్9:

భావితరాల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేలా ప్రణాళికాబ ద్ధంగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. భవిష్యత్తు కోసం ఎదురు చూడకుం డా, దాన్ని నిర్మించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్(ఎఫ్ టీసీసీఐ) ఆధ్వ ర్యంలో మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆ ర్సీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన 'ఎఫ్ టీసీసీఐ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2026' ప్రదానో త్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఐటీ, లైఫ్ సైన్సెస్ నుంచి మ్యానుఫ్యాక్చరింగ్, డీప్‘టెక్ వరకు తెలంగాణను దేశంలోనే అత్యంత ఆకర్షణీ యమైన వృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. పరి శ్రమ 4.0 విప్లవంలో భాగంగా దూసుకొస్తు న్న ఆటోమేషన్, డీప్‘టెక్ సవాళ్లను ఎదుర్కొ నేలా రాష్ట్రంలో కాంప్రహెన్సివ్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అదే సమయం లో... భవిష్యత్తు తరాలకు మేలు జరిగేలా స్థిరమైన, పర్యావరణహిత పారిశ్రామిక వృద్ధి కి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. రాబో యే రోజుల్లో పారిశ్రామికాభివృద్ధి అనేది కేవ లం భూమి, మలధనంపైనే కాకుండా... మే ధో సంపత్తి, నాలెడ్జ్ ఎకానవి ఆధారంగానే సాధ్యమవుతుందన్నారు. అందుకు... పరిశ్ర మల అవసరాలకు, విద్యాసంస్థల శిక్షణకు మధ్య ఉన్న స్కిల్ గ్యాప్‌ను పూడ్చాల్సిన అవ సరముందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభు త్వం తెలంగాణను స్కిల్ క్యాపిటల్ గా మా ర్చాలనే సంకల్పంతో 'యంగ్ ఇండియా స్కిల్స్ యనివర్సిటీ'కి శ్రీకారం చుట్టిందన్నా రు. రాష్ట్రానికి కొత్త పెట్టుబడులను తీసుకొ చ్చి.. ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతోనే ముందుకెళ్తున్నామ న్నారు. పారిశ్రామికాభివృద్ధిని కేవలం హైద రాబాద్‌కే పరిమితం చేయకుండా... రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలకు విస్తరిస్తున్నామన్నా రు. రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈలను మరింత ప్రోత్సహించేందుకు దేశంలోనే తొలిసారిగా ప్రత్యేక 'ఎంఎస్ఎంఈ పాలసీ'ని తీసుకొచ్చా మన్నారు. పారిశ్రామికవేత్తలకు 2017 నుం చి చెల్లించాల్సిన పెండింగ్ సబ్సిడీలను దశల వారీగా చెల్లిస్తున్నామన్నారు. అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకునే కనీస వేతనాలను నిర్ణయించామన్నారు. పారి శ్రామికవేత్తలను మేం కేవలం పెట్టుబడిదా రులుగా మాత్రమే చూడటం లేదని... రాష్ట్ర ప్రగతిలో కీలక భాగస్వాములుగా భావిస్తు న్నామన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభి వృద్ధికి పారిశ్రామికవేత్తలిచ్చే సలహాలు, సూచ నలను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామ న్నారు. సరికొత్త ఆవిష్కరణలతో ముందుకొ చ్చే పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు.

# ఆడబిడ్డలతో పెట్టుకుంటే అధికారంలో ఉంటారా?

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాణాలతో మాల్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డ లను కోటీశ్వరులుగా మారుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. దళారులు, దోపిడీదారులకు తమ ప్రభుత్వంలో చోటులేదని స్పష్టం చేశారు. 2034 వరకు ప్రజాప్రభుత్వం కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆడబిడ్డ లకు అండగా ఉండే బాధ్యత తమదని తెలిపారు. ఎవరెన్నీ కుట్రలు చేసినా మహిళా సంఘాలను ఆదుకుంటున్నామని చెప్పుకొచ్చారు. రూ.60 వేల కోట్ల రుణాలతో ఆర్థికంగా నిలబెడుతున్నా మని తెలిపారు. ఆడబిడ్డలు సంతోషంగా ఉండా లని మంచి చీరలు ఇస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన చీరలను ఎవరైనా కట్టుకున్నారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డల సంక్షేమానికి అన్నివేళలా కృషిచేస్తామని తెలిపా రు. పంట మార్పిడి విషయంలో మహిళలు చొర వ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. మన సంస్కృతి, సంప్రదాయల్లో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు గుర్తింపు ఉంటుంది. మహిళలకు ఇవ్వాల్సిన రూ.4వేల కోట్ల సున్నా వడ్డీ నగదును గత ప్రభుత్వం చెల్లించలేదు. మహిళలతో పెట్టుకున్న ఎవరైనా అధికారంలో ఉంటారా? మహిళలతో పెట్టుకున్నందుకే బీఆరఎస్ ప్రభుత్వం ఓడిపోయింది. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆర్టీసీకి రూ.10,500 కోట్లు చెల్లించాం‘ అన్నారు. అందరికంటే ముందుంటామని



మహిళలు నిరూపిస్తున్నారు. వ్యవసాయానికి ప్రాణవాయువు ఆడబిడ్డలు. ఆడబిడ్డ పుడితే.. మహాలక్ష్మి వచ్చిందని సంతోషపడే సంస్కృతి మనది. మన సంస్కృతి, సంప్రదాయాల్లో మహిళలకు ప్రత్యేక గుర్తిపు ఉంది. మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుంది. మహిళలను స్ఫూర్తిగా తీసుకొని మేం పరిపాలన చేస్తున్నాం. అమెరికాలో మహిళలకు ఓటు హక్కు వచ్చేందుకు వందల ఏళ్లు పట్టింది. భారత్‌కు స్వాతంత్య్రం రాగానే మహిళలకు ఓటు హక్కు ఇచ్చిన ఘనత నెహ్రూకే దక్కుతుందని రేవంత్ అన్నారు. స్థానిక ఎన్నికల్లో మహిళలకు రాజీవ్‌గాంధీ రిజర్వేషన్లు ఇచ్చారు. సోనియా గాంధీ 2013లో చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు ప్రవేశపెట్టారు. అంబానీ, ఆదానీలకు పోటీగా పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్‌ను రాష్ట్ర మహిళలు నిర్వహిస్తున్నారు. త్వరలోనే మహిళా శక్తి భవనాలు నిర్మిస్తామని అన్నారు.

**మహిళలు ఎదుగుతుంటే ఓర్వలేని బిఆర్ఎస్: సీతక్క**

మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని కాంగ్రెస్ సర్కార్ కోరుకుంటే బీఆరఎస్ ఏడుస్తోందని మంత్రి సీతక్క విమర్శించారు. మహిళలు ఎదిగితే బీఆరఎస్ ఓర్వలేకపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల కోసం ఫ్రీ బస్ స్కీమ్ తీసుకొస్తే కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని బీఆరఎస్ పై ఫైర్ అయ్యారు. మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ ప్రభుత్వం మహిళా శక్తి సభ నిర్వహించింది. మంత్రి సీతక్క ఈ సభకు హాజరై ప్రసగించారు. రాష్ట్రంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు రూ.61 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని తెలిపారు. రూ.2 వేల కోట్ల వడ్డీ డబ్బులను ప్రభుత్వమే చెల్లింస్తుదని చెప్పారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఉపాధి కల్పిస్తున్నామన్నారు. మడు వేలకు పైగా మహిళా సంఘాలకు ఐకేపీ సెంటర్లు ఇచ్చామని.. వీటి ద్వారా ఆడబిడ్డలకు గతేడాది రూ.159 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో చదువుకోని 12 లక్షల మంది మహిళలకు చదువు చెప్పిస్తున్నామన్నారు. 60 ఏళ్లు దాటిన మహిళలను కూడా మహిళా సంఘాల్లో చేర్చుతున్నామని తెలిపారు. గ్రావిణ మహిళలు స్వయంగా తయారు చేసే ఉత్పత్తులను ప్రపంచానికి చూపిస్తున్నామని అన్నారు.

# ధాన్యం కొనుగోళ్లపై కేంద్రం తిరకాసు

(మొదటి పేజీ తరువాయి)

మరోసారి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి లేఖ రాస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల ప్రొక్యూర్‌మెంట్ వచ్చే అవకాశం ఉందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఇంకా పంట సాగవుతుందని చెప్పారు. ప్రతిపక్షాలు చెప్పేవన్నీ అబద్ధాలేనని పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖ కార్యాలయం నుంచి నేరుగా ఆన్‌లైన్‌లో రైతులు, మహిళా సంఘాల అకౌంట్‌లో నగదు వేస్తున్నామని చెప్పారు. మహిళ సంఘాలకు కేంద్ర ప్రభుత్వం నిధుల నుంచి రూ.170 కోట్లు చెల్లించామని వివరించారు. 8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్క జొన్న కూడా కొనుగోలు చేశామని తెలిపారు. క్వింటాకు రూ.1000 నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత బాధ్యతగా కొనుగోలు చేయలేదని చెప్పారు. భవిషత్తులో పాడి ప్రొక్యూర్‌మెంట్‌లో ఏ విధంగా పోవాలని దేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు పర్యటిస్తున్నాయని వివరించారు. రాష్ట్రంలో హమాలీల సమస్య అధికంగా ఉందన్నారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న స్టోరేజ్ సరిపోవడం లేదన్నారు. బుధవారం మేడిగడ్డలో మడు బ్యారేజీల టెస్టింగ్ ప్రక్రియపై సవిక్ష చేస్తామని చెప్పారు. ఈ మడు బ్యారేజిల్లో నీళ్లు నింపొద్దని ఇప్పటికే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్ఏ చెప్పిందని గుర్తు చేశారు. మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టకుపోతాయని ఎన్‌డీఎస్ఏ స్పష్టం చేసిందన్నారు. దేశంలోనే రికార్డ్ స్థాయిలో తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లు చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెంగాణలో ఎక్కువ ధాన్యం ఉత్పత్తి అయ్యిందని.. యాసంగిలో రికార్డ్ స్థాయిలో ధాన్యం కొన్నామని చెప్పారు. రబీ, ఖరీఫ్ సీజన్ కలిపి 147 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని.. ఇన్ని టన్నుల ధాన్యం సేకరణ దేశంలోనే రికార్డ్ అని తెలిపారు. వడ్ల కొనుగోళ్లకు సంబంధించి రూ.35,077 కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని.. రైతులకు ఇబ్బంది లేకుండా స్థానికంగా ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 52 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ టార్గెట్ పెట్టిందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 75 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించిందని తెలిపారు. తెలంగాణ పొరుగు రాష్ట్రం ఏపీలో 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు మాత్రమే జరిగిందని పేర్కొన్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే వరిలో 61 శాతం తెలంగాణలోనే అవుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ద్వారా మహిళా సంఘాలు, పీఏసీలను బలపరుస్తున్నామన్నారు. మహిళా సంఘాల ద్వారా 53 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయించామని.. రూ.171 కోట్లు మహిళా సంఘాలకు ఇచ్చామన్నారు. పీఏసీల ద్వారా 90 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని తెలిపారు. బీజేపీ, బీఆరఎస్ ధాన్యం కొనుగోలుపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని దుష్ప్రచారం చేస్తున్నాయని ఫైర్ అయ్యారు. ధాన్యం కొనుగోళ్లపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీరుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్‌రెడ్డి బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. దేశంలో ఏ బీజేపీ పాలిత రాష్ట్రంలోనూ.. తెలంగాణలో సేకరించినంతా ధాన్యం సేకరించలేదని తెలిపారు. అలాంటి బీజేపీ నేతలు ఇక్కడ యాత్రలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రతిపక్షాలు చెప్పేవి అన్ని అబద్దాలేనని మండిపడ్డారు. ధాన్యం విషయంపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని పదిసార్లు కలిశామని తెలిపారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని కోరామని.. కానీ కేంద్రం ఎందుకు కొనుగోలు చేయట్లేదని ప్రశ్నించారు. రైతులపై బీజేపీ వైఖరి స్పష్టం అవుతోందని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా బాధ్యతగా ధాన్యం కొనుగోలు చేయలేదని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. భవిషత్తులో పాడి ప్రొక్యూర్‌మెంట్‌లో ఏ విధంగా పోవాలనే అంశంపై.. దేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు పర్యటిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో హమాలీల సమస్య ఎక్కువగా ఉందని ప్రస్తావించారు. మోస్ట్ అడ్వాన్స్ మోడరైజేషన్ సిస్టం తేవాలని తాము నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. తెలంగాణలో ఇప్పుడు ఉన్న స్టోరేజ్ సరిపోవట్లేదని తెలిపారు.

# రాజధానిలో తొలకరి బీభత్సం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్9:

తొలకరి పలకరించింది. నైరుతి ప్రవేశంతో హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురిసింది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. నగరం లో పలు చోట్ల ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలుల తీవ్రతకు రామ్ నగర్‌లోని వీఎస్టీ రోడ్డులో భారీ వృక్షం నేలకొరి గింది. అలాగే, హైదర్‌గూడలోనూ ఓ భారీ వృక్షం నేలకొరగడంతో ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. పలుచోట్ల రహదారులపై వర్షం నీరు చేరింది. ముషీరాబాద్‌లో ఈదురుగాలులకు విద్యుత్ సరఫరాలో అంతరా యం కలిగింది. భాగ్యనగరంలో భారీ వర్షం కురు స్తోండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధి కారులు హెచ్చరించారు. సిటీలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతోండ టంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లపై భారీగా వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహ నదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. ముఖ్యంగా లోతట్టు కాలనీలు, ప్రధాన రహదారులు, కూడళ్లలో నీరు చేరడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పంజాగుట్ట, ఖైరతాబాద్, బంజారాహిల్స్, యసఫ్‌గూడ, టోలీచౌకి, ఫిలింనగర్, అవిర్‌పేట్, ఎస్సార్‌నగర్, ఎర్రగడ్డ, సనత్‌నగర్ తదితర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. పలు ప్రాంతాల్లో వాహనాలు నెమ్మదిగా సాగుతుండగా, కొన్ని చోట్ల ట్రాఫిక్ జాం అయింది. కార్యాలయాలు, విద్యాసంస్థల నుంచి ఇళ్లకు వెళ్లే ప్రజలు వర్షం కారణంగా ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షాల నేపథ్యంలో జీహెచఎంసీ సిబ్బంది అప్రమత్తమయ్యారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడుతూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని, వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు సూచిస్తున్నారు. వాతావరణ శాఖ అధికారులు మరికొన్ని గంటల పాటు నగరంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలు, చెట్లు, నీటితో నిండిన ప్రాంతాల వద్ద జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భారీ వర్షాల ప్రభావంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తెలంగాణలో బుధవారం కూడా పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో నేడు అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 40 నుంచి 50కి.వి వేగంతో ఈదురుగాలులతో వర్షాలు పడొచ్చని పేర్కొంది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్ జిల్లాలకు మోస్తరు వర్ష సూచన ఉన్నట్లు తెలిపిన వాతావరణ శాఖ అధికారులు.. కామారెడ్డిలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే, బుధవారం వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

## మొహర్రం ఊరేగింపునకు విస్తృత ఏర్పాట్లు

- ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష
- మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్9:

ఈనెల 16న జరగనున్న మొహర్రం ఉరేగింపు కార్య క్రమాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని రాష్ట్ర రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మొహర్రం పవిత్ర మాసం ఏర్పాట్లపై మంగళ వారం డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాల యంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తో కలిసి వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సందర్భం గా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించా రు. మొహర్రం కార్యక్రమాలు నిర్వహించే ఆశుర్ ఖానాల వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆశుర్ ఖానాల పరిసర ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజ్, రోడ్ల మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాల ని, అన్ని చోట్ల హైమాస్ట్ లైట్లను ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, వాటర్ బోర్డ్ అధికారులు తాగు నీటి సరఫరా చేయాలని, జి.హెచ్.ఎం.సి అధికారులు పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని అన్నారు. మొబైల్ టాయిలెట్స్ తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి అధికారులు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మొహర్రం ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రధాన ఊరేగింపు ప్రారంభం కానున్న బీబీ‘కా’ఆలం పరిసరాల ప్రాంతంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆశుర్ ఖానాలకు వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. వైద్య శిబిరాలు, అంబులెన్స్ లను కూడా అందుబాటులో ఉంచాలని అన్నారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ వైస్ ఛైర్మన్ ఫహీం కురేషీ, చార్మినార్, బహదూర్‌పురా, యాకత్ పురా, నాంపల్లి, కార్వాన్, మల్కాజిగిరి ఎమ్మెల్యేలు, విర్ జుల్ఫెకర్ అలీ, మహమ్మద్ ముబీన్, జాఫర్ హుస్సేన్, మాజిద్ హుస్సేన్, కౌసర్ మొహియుద్దీన్, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీలు విర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి, విర్జా రహ్మత్ బేగ్, వక్ఫ్ బోర్డు చైర్మన్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్(ఊఓచాః) ఎండీ అశోక్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీఉల్లా, వక్ఫ్ బోర్డు అఇక్ష తదితరులు పాల్గొన్నారు.



## ఆర్అండ్‌బిలో అవినీతి అనకొండ

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఉదయం నుంచి తనిఖీలు కొనసాగాయి. మోహన్ నాయక్ ఈఎన్‌సీ హోదాలో ఉన్న సమయంలో వందల కోట్ల రూపాయల విలువైన ఆస్తుల ను కూడబెట్టినట్లు ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో మొత్తం 11 చోట్ల ఏకకాలంలో దాడులు చేపట్టారు. మియాపూర్ లోని ఓ గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న విల్లా నంబర్‘98లో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏసీబీ బృందాలు సోదాలు నిర్వహించాయి. భద్రతా కారణాల దృష్ట్యా అధికారుల అనుమతి లేకుండా ఎవరినీ లోపలికి అనుమతించ లేదు. సోదాల సందర్భంగా పలు కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు, నగదు, బంగారు ఆభరణాలను అధికారులు గుర్తించినట్లు స మాచారం. ప్రాథమిక సమాచారం ప్రకారం.. రోడ్ల నిర్మాణాల కు సంబంధించిన టెండర్ల కేటాయింపుల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు మోహన్ నాయక్‌పై గతంలోనే పలు ఆరోపణలు వచ్చాయి. ముఖ్యంగా కాంట్రాక్టర్లకు టెండర్లు కేటాయించే ప్రక్రియలో అక్రమాలకు పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఏసీబీ విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. సోదాలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి లెక్కలు, స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువపై అధికారిక వివరాలు వెల్లడించాల్సి ఉంది. సాయంత్రం వరకు ఈ తనిఖీలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు తెలిపా రు. సోదాలు పూర్తయిన అనంతరం కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఏసీబీ వెల్లడించనున్నారు. మోహన్ నాయక్ ఇంటితోపాటు 15 ప్రాంతాల్లోని ఆయన బంధువుల నివాసా ల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. అతడి ఇంట్లో 20కి పైగా విదేశీ మద్యం సీసాలను గుర్తించారు. మంగళవారం ఉదయం నుంచి తనిఖీలు కొనసాగుతున్నాయని, సోదాలు పూర్తయిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు. మోహన్ నాయక్ ఇంట్లో చేపట్టిన తనిఖీల్లో రూ.60లక్షల నగదు గుర్తించినట్లు ఏసీబీ జాయింట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. కిలో బంగారు నగలు, 13 బంగారు బిస్కెట్లు గుర్తించినట్లు తెలిపారు. హైదరాబాద్, నిజామాబాద్‌లో ఇళ్ల స్థలాల పత్రాలు గుర్తించామని తెలిపారు. మరోవైపు, మోహన్ నాయక్ కార్యాలయంలోనూ ఏసీబీ సోదాలు జరిపింది. ఎర్రమంజిల్‌లోని కార్యాలయంలో పలు ఫైళ్లను తనిఖీ చేస్తున్నారు. అక్కడి అధికారుల నుంచి కూడా వివరాలు సేకరిస్తున్నారు. అతడి ఆస్తుల విలువ రూ.100 కోట్లకు పైనే ఉంటుందని ఏసీబీ అంచనా వేస్తోంది.

## ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

వడ్లను ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. కార్పోరేట్ శక్తుల దయాదక్షిణ్యాల కోసం రైతులు ఎదురు చూసేలా కేంద్రం చేస్తోందని విమర్శించారు. ఏ రాష్ట్రంలోనూ వడ్ల కొనుగోళ్లు జరగడం లేదన్నారు. తాము మొక్కజొన్నలు కూడా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. పదేళ్లు అధికారం లో ఉన్న బీఆరఎస్ పార్టీ ఉచిత విద్యుత్ ఇచ్చింది కానీ డిస్క మ్‌లకు డబ్బులు చెల్లించలేదన్నారు. కానీ ఇప్పుడు డిస్కమ్‌ల కు డబ్బులు చెల్లిస్తున్నామని అన్నారు. ఎన్నికల సందర్భంగా నేను, సీఎం ఇక్కడి ప్రజలకు హావిలు ఇచ్చాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం’ అని భట్టి తెలిపారు. దేవాదుల ప్రాజెక్టును బీఆరఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని వ్యాఖ్యా నించారు. దేవాదుల ప్రాజెక్టు పనులు త్వరలోనే పూర్తి చేస్తా మని స్పష్టం చేశారు. రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు.. తడిసిన ధాన్యాన్ని కూడా కొంటున్నామన్నారు. స్టేషన్ ఘన పూర్ నియోజకవర్గం ఒకప్పుడు వలసల ప్రాంతమని.. కానీ ఇప్పుడు అభివృద్ధి జరుగుతోందన్నారు. రఘునాథపల్లిలో 230ఐV సబ్ స్టేషన్ ఏర్పాటును పరిశీలిస్తామని ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తడిచిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. 72 లక్షల టన్నుల ధాన్యం సేకరించి రూ.14వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం. రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం ఎందుకు కొనుగోలు చేయట్లేదు? రాష్ట్రం సేకరించిన మొక్కజొన్నను కూడా కేంద్రం కొనుగోలు చేయాలి. 30 లక్షల పంపుసెట్ల విద్యుత్తు బిల్లులు రూ.14వేల కోట్లు డిస్కమ్‌లకు చెల్లిస్తున్నాం. 53 లక్షల కుటుంబాలకు 200 యనిట్ల ఉచిత విద్యుత్‌కు రూ.5వేల కోట్లు చెల్లిస్తున్నాం. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేం దుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గతంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలుచేస్తున్నాం. దేవాదుల ప్రాజెక్టు ను గత ప్రభుత్వం గాలికొదిలేసింది. దేవాదులకు నిధులు మంజూరుతో పనులు వేగంగా సాగుతున్నందున ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేస్తాం. రైతులకు రూ.22వేల కోట్ల రుణమాఫీ చేశాం అని వివరించారు.




# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## సర్వీస్ రోడ్ ర్యాలీ నిర్వహించిన భవన నిర్మాణ కార్మికులు



చౌటుప్పల్ జూన్ 9 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ నారాయణపూర్ మండల భవన నిర్మాణ కార్మికులు మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ హైవేపై భారీ ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకు వివిధ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘంఈ కింది డిమాండ్స్ ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ప్రతి భావన నిర్మాణ కార్మికులకు 55 సంవత్సరాలు నిండిన వారికి ఐదు వేల రూపాయలు పెన్షన్ చెల్లించాలని ప్రతి కార్మికులకి ఈఎస్ఐ కార్డు సదుపాయం కల్పించాలి అలాగే ప్రతి కార్మికుడు ప్రమాదవశాత్తు మరణించినచో 20 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఒకవేళ అంగవైకల్యం కలిగినచో పదిలక్షలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలి సంక్షేమ బోర్డు కార్డు ఉన్న ప్రతి కార్మికుడు సహజ మరణం చెందిన వారికి పది లక్షలు ఎక్స్గ్రేషియో చెల్లించాలి పతి కార్మికుల ఇంట్లో కుమార్తె వివాహానికి లక్ష రూపాయలు ఇవ్వాలి మరియు సంక్షేమ బోర్డు కార్డు ఉన్న ప్రతి కార్మికుని ఇంటిలో ప్రసూతి సమయాన 60000 చెల్లించాలి సంక్షేమ బోర్డు ప్రైవేటీకరణను ఎత్తివేసి ప్రభుత్వమే కొనసాగించాలి అని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో బొల్లా మౌని రాములు నరసింహ సుక్క యాదయ్య ఎర్నం శ్రీనివాస్ నెలికంటి నరసింహ కలకుంట్ల శివకుమార్ వెంకటయ్య సీమ కండ్ల శ్రీరాములు మదారి మార్క్ సదానందం నరసింహ శ్రీను జువ్వి యాదయ్య లింగస్వామి రేఖ మల్లయ్య ఉబ్బు యాదయ్య జాజుల బిక్షపతి గజ్జల రాజు ఊదరి రామచంద్రం బందేలా ఈశ్వర్ బాదరాజు లక్ష్మయ్య గోరిగే సోములు ఆదిమూలం నందీశ్వర్ కొంగరి మారయ్య జంగయ్య పులమోని శంకర్ దుర్గం గాలయ్య సిరిపంగి దశరథ తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, జూన్ 09(వార్త వేదిక సూర్య)

మోండా మార్కెట్ డివిజన్ పాట్ మార్కెట్ లో జరుగుతున్న సిసి రోడ్ పనులను మంగళవారం మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజిపడకూడదాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్, గణేష్, రాహుల్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బూత్ గెలిస్తేనే ఎన్నిక గెలిచినట్టే..

### కాంగ్రెస్ శ్రేణులు సమష్టిగా పనిచేయాలి
### -మాజీ కార్పొరేటర్ తొలకంటి ప్రేమ్ దాస్ గౌడ్

రాజేంద్రనగర్, జూన్ 09 ( వార్త వేదిక సూర్య ) :





కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సోమ శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో ఆయన నివాసంలో బూత్ కమిటీల సమావేశం ఘనంగా నిర్వహించారు. బాబుల్ రెడ్డి నగర్ పరిధిలోని మొత్తం తొమ్మిది పోలింగ్ బూత్‌ల కమిటీల సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. బాబుల్ రెడ్డి నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఐదు పోలింగ్ బూత్‌లు, విద్యానికేతన్ విద్యాలయంలో నాలుగు పోలింగ్ బూత్‌లు ఉండగా, అన్ని బూత్‌ల కమిటీలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సోమ శ్రీనివాస్ గుప్తా తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ తొలకంటి ప్రేమ్ దాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి బూత్ కమిటీలు వెన్నెముకలని అన్నారు. పార్టీ కార్యకర్తలు కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములు అవుతూ పార్టీ సిద్ధాంతాలను ఇంటింటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉ ఒదన్నారు.బూత్ బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుంది.. బూత్ గెలిస్తేనే ఎన్నిక గెలిచినట్టే” అని పేర్కొన్న ప్రేమ్ దాస్ గౌడ్, ప్రతి బూత్ కమిటీ సభ్యుడు తన పరిధిలోని ఓటర్లతో నిరంతర సంబంధాలు కొనసాగించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీపై మరింత విశ్వాసం పెంచాలని కోరారు..సోమ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ, బూత్ స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయడం ద్వారా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి బలమైన పునాది వేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం అంకితభావంతో పనిచేసి ప్రజల మద్దతు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ధనంజయ్, టి. ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, కాశిగారి యాదగిరి, మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్, కోట పవన్ కుమార్, మామిడి శెట్టి శ్రీనివాస్, బోనకుర్తి రాము, కాళిదాస్, ఉప్పర్ హనుమంతు, కే. శ్రీనివాసరెడ్డి, ఓం ప్రకాష్, మల్లేష్, జగన్, సురేష్, వి. కృష్ణ, రవి ముదిరాజ్, కిషోర్, కిరణ్, మైముద్, సోమ సందీప్ గుప్తా, రాయుడు, ఏ. శ్రీనివాస్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# షాబాజ్ గూడ, మహ్మద్ గూడ లో మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల పర్యటన



సికింద్రాబాద్, జూన్ 09(వార్త వేదిక సూర్య)

మహ్మద్‌గూడ ప్రాంతంలో నెలకొన్న తాగునీటి, డ్రైనేజీ సమస్యలపై స్థానికుల ఫిర్యాదుల మేరకు మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో పాడైపోయిన పవర్ బోర్లను పరిశీలించి స్థానికులతో మాట్లాడారు.పవర్ బోర్లు పనిచేయకపోవడంతో గత కొంతకాలంగా తాగునీటి కొరత తీవ్రంగా ఉందని, రోజువారీ అవసరాలకు కూడా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన డా. సామల హేమ గారు సంబంధిత అధికారులతో మాట్లాడి పవర్ బోర్ల మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయించి నీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అనంతరం కాలనీలోని డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన ఆమెకు పలుచోట్ల డ్రైనేజీ నీరు రోడ్లపైకి వచ్చి ఓవర్‌ఫ్లో అవుతున్నట్లు స్థానికులు వివరించారు.సమస్య తీవ్రతను గుర్తించిన డా. సామల హేమ గారు శాశ్వత పరిష్కారం కోసం కొత్త డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేయించే దిశగా అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గారి సహకారంతో ఇప్పటికే డివిజన్ అభివృద్ధిలో ముందుండి అని ఆమె తెలిపారు స్థానికులతో మాట్లాడుతూ ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని స్థానికులను కోరారు.ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ నాయకులు జాకీర్,రహీం పాషా తదితరులు పాల్గొన్నారు

# ప్రజలు సర్వేకు సహకరించాలి

### డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి
### జూన్ 15 వరకు ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ సర్వే
### కాలనీల్లో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న జీహెచ్ఎంసీ బీఎల్‌వోలు

రాజేంద్రనగర్, జూన్ 09 ( వార్త వేదిక సూర్య ) :

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అన్ని కాలనీలలో జీహెచ్ఎంసీ బీఎల్‌వోలు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి తెలిపారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, సవరణలు, చిరునామా మార్పులు వంటి అంశాలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజలు తమ ప్రాంత బీఎల్‌వోల ద్వారా సమర్పించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రత్యేక ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ జూన్ 15వ తేదీ వరకు కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు చేయించు కోవాలని సూచించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి కోరారు. జీహెచ్ఎంసీ బీఎల్‌వోలు నిర్వహిస్తున్న సర్వేకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రాజేంద్రనగర్‌లో బీజేపీ శక్తి కేంద్రాల సమావేశం



## - ఎస్ఐఆర్ ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు

రాజేంద్రనగర్, జూన్ 09 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శక్తి కేంద్రాల సమావేశం బీజేపీ కార్యాలయంలో నిర్వహించబడింది. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని బీఎల్‌ఏ–2ల ద్వారా సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గోల్కొండ – గోషామహల్ జిల్లా ఇన్‌చార్జి వై. శ్రీధర్ హాజరై కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ, పోలింగ్ స్టేషన్ల వద్ద బీఎల్‌వోలు 2022 మరియు 2025 ఓటరు జాబితాలను అందుబాటులో ఉంచి, కొత్త ఓటర్ల నమోదుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు, ఒకటి కంటే ఎక్కువసార్లు జాబితాలో ఉన్న ఓటర్ల పేర్లను గుర్తించి తొలగించడం, ఓటరు వివరాల మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఐదు బూతులు, ఏవీఎం హైస్కూల్‌లోని మూడు బూతుల వద్ద అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని, ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జి. బాబురావు, గుడిసె యాదయ్య, పి. రవీందర్, ఈ. వేణుగోపాల్, కె. నరసింహ, ఎన్. రవీందర్, పెంటయ్య, రామరెడ్డి, జంగయ్య, శశిధర్, నందిగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షం విషాదం..

### కరెంట్ షాక్‌తో ఇద్దరు యువకుల మృతి

రాజేంద్రనగర్, జూన్ 09 ( వార్త వేదిక సూర్య ) :



నగరంలో కురిసిన భారీ వర్షాలు విషాదాన్ని మిగిల్చాయి. పాతబస్తీ ప్రాంతంలో కరెంట్ షాక్ తగిలి ఇద్దరు యువకులు మృతి చెందారు. చాంద్రాయ ణగుట్టకు చెందిన జాఫర్, అబూ అనే యువకులు ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.భారీ వర్షాల కారణంగా విద్యుత్ తీగలు తెగి రోడ్డుపై పడినట్లు సమాచారం. ఈ సమయంలో ఆటోలో ప్రయాణిస్తున్న జాఫర్, అబూ దిగిన అనంతరం రోడ్డుపై ఉన్న విద్యుత్ వైర్లను గమనించకపోవడంతో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురయ్యారు. తీవ్రంగా గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందినట్లు తెలుస్తోంది.ఈ ఘటనతో చాంద్రాయణ గుట్ట ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వర్షాకాలంలో విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాల సమీపంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. భారీ వర్షాల సమయంలో రోడ్లపై నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో మరింత జాగ్రత్తలు పాటించాలని హెచ్చరిస్తున్నారు.

# జూన్ 15 వరకు ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ సర్వే

## - ప్రజలు బీఎల్‌వోలను సంప్రదించాలని అత్తాపూర్ సర్కిల్ కమిషనర్ మల్లయ్య సూచన

రాజేంద్రనగర్, జూన్ 09 ( వార్త వేదిక సూర్య ) :

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా ప్రతి కాలనీలో జీహెచ్ఎంసీ బీఎల్‌వోలు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు అత్తాపూర్ సర్కిల్ కమిషనర్ మల్లయ్య తెలిపారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, సవరణలు, చిరునామా మార్పులు వంటి అంశాలను ప్రజలు తమ ప్రాంత బీఎల్‌వోలను సంప్రదించి పూర్తి చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఈ ప్రత్యేక సర్వే కార్యక్రమం జూన్ 15వ తేదీ వరకు కొనసాగుతుందని వెల్లడించారు. ప్రతి కాలనీ నివాసితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు ఉండేలా చూసుకోవాలని కమిషనర్ మల్లయ్య కోరారు.జీహెచ్ఎంసీ సిబ్బంది నిర్వహిస్తున్న ఈ సర్వేకు ప్రజలు సహకరించి అవసరమైన పత్రాలు అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# శ్రవణ్ పై జరిగిన హత్యను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి

### మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, జూన్ 09(వార్త వేదిక సూర్య)

ఈ నెల 01వ తేదిన శ్రవణ్ పై జరిగిన హత్యను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ డిమాండ్ చేస్తూ మంగళవారం సంజీవ నగర్, వాల్మీకినగర్, గాంధి నగర్ పలు ప్రాంతాల్లో కొవ్వొత్తుల ర్యాలి నిర్వహిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

VVS_PAGE04_Mana Telengana-685-Main.qxd 10-06-2026 00:54 Page 1



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
బుధవారం
జూన్ 10, 2026
సంపుటి : 2 సంచిక : 21

Follow:

# రోడ్ల విస్తరణతోనే ప్రాంతాల అభివృద్ధి





## జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

రాజేంద్రనగర్, జూన్ 09 ( వార్త వేదిక సూర్య ) :
రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉన్నప్పుడే ఏ ప్రాంత మైనా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలో జరుగుతున్న రోడ్ల విస్తరణ, నాలాల అభివృద్ధి పనులను మంగళవారం ఆయన ప్రాజెక్ట్స్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అజీమ్ హోటల్ నుంచి బాలాపూర్ వెళ్లే ప్రధాన మార్గంలోని చర్చ్ గేట్ వరకు చేపడుతున్న 80 అడుగుల రోడ్డు విస్తరణ పనుల పురోగతిని సమీక్షించారు. అలాగే బండ్లగూడ నుంచి షాహిన్ నగర్‌కు వెళ్లే మార్గంలో జరుగుతున్న 100 అడుగుల రోడ్డు విస్తరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా రహదారుల విస్తరణ అత్యవసరమని పేర్కొన్న జోనల్ కమిషనర్, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రోడ్ల విస్తరణతో పాటు నాలాల విస్తరణ, అభివృద్ధి పనులపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల అమలులో సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ తనిఖీలలో ఇంజనీరింగ్ విభాగం ఇన్‌చార్జ్ ఎస్‌ఈ నాగేందర్ గౌడ్, ప్రాజెక్ట్స్ విభాగం ఎస్‌ఈ మోహన్ రెడ్డి, డీఈ కాశిఫ్ హుస్సేన్, ఏఈ ఖాజా ఫైజల్ తదితరులు పాల్గొన్నారు.






## నూతన ఎమ్మార్వో కు శుభాకాంక్షలు తెలిపిన పాపి రెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి

కూకట్ పల్లి, జూన్ 09 (వార్త వేదిక సూర్య )
కూకట్ పల్లి మండల తహాశీల్దార్ (ఎమ్మార్వో) గా బాధ్యతలు చేపట్టిన అశోక్ కుమార్ కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి పలువురు బస్తి నేతలతో కలిసి మంగళవారం అశోక్ కుమార్ ను కలిసి పుష్పగుచ్ఛలను అందిస్తూ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బస్తి లోని సమస్యలను ఎమ్మార్వో కు వివరించారు. కార్యక్రమంలో శంకర్ రెడ్డి, రెడ్డి సత్యనారాయణ రెడ్డి, యాదగిరి , లక్ష్మణ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

| RAJENDRANAGAR | | |
|---|---|---|
| GOVT JUNIOR COLLEGE | | |
| POLLING STATION NO | BLO NAME | PHONE NUMBER |
| 176 | SAI BABA | 7337052676 |
| 177 | LAXMAN | 8341055492 |
| 178 | SANGEETHA | 9951352990 |
| 179 | HARISH | 8008514968 |
| 180 | MEENA | 7396413463 |
| AVM HIGH SCHOOL | | |
| 329 | SHASHI REKHA | 9154295265 |
| 330 | LALITHA | 8712026256 |
| 331 | LAXMI | 8008403595 |

# ఓటరు హక్కును కాపాడుకోండి

## ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనండి

రాజేంద్రనగర్, జూన్ 09 ( వార్త వేదిక సూర్య ) :
తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతోంది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది. ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటరు జాబితాలో తన పేరు, వివరాలు సక్రమంగా నమోదై ఉండటం అవసరం. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాలో ఉన్న వివరాలను ధృవీకరించడం, చిరునామా మార్పులు, పేర్లలో పొరపాట్లు, మరణించిన వారి పేర్ల తొలగింపు, ఒకే వ్యక్తికి రెండు చోట్ల నమోదైన పేర్ల గుర్తింపు వంటి అంశాలను పరిశీలిస్తారు. దీంతో ఓటరు జాబితా మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించ బడుతుంది. ప్రతి ఓటరు తమ వద్ద ఉన్న ఓటరు గుర్తింపు కార్డుతో పాటు అవసరమైన పత్రాలను తీసుకుని తమ ప్రాంతానికి సంబంధించిన బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ) ను సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవాలి. అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్న సందర్భంలో ప్రజలు సహకరించి సరైన సమాచారాన్ని అందించాలి. ఓటరు జాబితాలో మీ పేరు, చిరునామా, ఇతర వివరాలు సక్రమంగా నమోదై ఉన్నాయో లేదో ఒకసారి పరిశీలించుకోవడం చాలా అవసరం. భవిష్యత్ ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే ఈ నమోదు ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా పూర్తి చేయడం మంచిది. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఓటరికి కీలక పాత్ర ఉంది. అందుకే ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఎన్నికల అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పత్తికుంట అభివృద్ధికి వినతి




## - గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై జోనల్ కమిషనర్‌కు విజ్ఞప్తి



రాజేంద్రనగర్, జూన్ 09 ( వార్త వేదిక సూర్య ) :
భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే గణేశ్ నిమజ్జన కార్యక్రమాలను మరింత సౌకర్యవంతంగా నిర్వహించేందుకు పత్తికుంట (వినాయక చెరువు) అభివృద్ధి చేయాలని సమితి ప్రతినిధులు రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సెంట్రల్ కమిటీ సభ్యుడు నారగూడెం మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రతి సంవత్సరం రాజేంద్రనగర్, కిస్మత్పూర్, బండ్లగూడ, హైదర్‌గూడ, ఉప్పర్‌పల్లి, అత్తాపూర్, ప్రేమావతి పేట్, శివరాంపల్లి, కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి, చంద్రాయణగుట్ట, కార్వాన్, లంగర్‌హౌస్‌తో పాటు మొయినాబాద్, శంకర్‌పల్లి మండలాల పరిసర ప్రాంతాల నుంచి సుమారు 20 వేల వరకు గణేశ్ విగ్రహాలు పత్తికుంటలో నిమజ్జనం చేస్తున్నట్లు తెలిపారు. విగ్రహాల సంఖ్య పెరగడంతో చెరువులో పూర్తిస్థాయిలో నిమజ్జనం కాకుండా కొన్ని విగ్రహాలు పైకి తేలిపోతుండటంతో భక్తులు, నిర్వాహకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 150 అడుగుల పొడవు, 50 అడుగుల వెడల్పు, 20 అడుగుల లోతుతో ప్రత్యేక గుంత తవ్వించి, మూడు క్రేన్లు పనిచేసే విధంగా రిటైనింగ్ వాల్, ప్లాట్‌ఫామ్ నిర్మించి నిమజ్జన ఏర్పాట్లు చేయాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన అనంతరం జోనల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ నరేందర్ గౌడ్, డీఈ యాదయ్య, ఏఈ నర్సింహమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్‌లతో కలిసి పత్తికుంట చెరువును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పొన్నమోని మల్లేష్ యాదవ్, దొప్ప సత్యనారాయణ ముదిరాజ్, సాబాధ విజయ్ కుమార్, విక్రమ్ చారి, సాయితేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కొత్త దిశ




## శంషాబాద్‌లో ఆర్టీసీ అద్దె బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జూన్ 09 ( వార్త వేదిక సూర్య ) :
మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ బస్సులను అద్దె ప్రాతిపదికన నడిపించే అవకాశాన్ని కల్పిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 400 సరికొత్త బస్సులను ప్రారంభించింది. ఈ మహత్తర కార్యక్రమంలో భాగంగా శంషాబాద్‌లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ స్థానిక మహిళా సంఘానికి కేటాయించిన ఆర్టీసీ అద్దె బస్సును రిబ్బన్ కట్ చేసి, పచ్చజెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పించి బస్సుల కొనుగోలుకు ప్రభుత్వం పూర్తి మద్దతు అందిస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలకు స్థిరమైన ఉపాధి, నిరంతర ఆదాయం లభించడంతో పాటు కుటుంబాల ఆర్థిక స్థితి మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. మహిళలు కేవలం గృహ నిర్వహణకే పరిమితం కాకుండా వ్యాపార, రవాణా రంగాల్లోనూ ముందుకు రావాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పానికి ఈ పథకం నిదర్శనమని అన్నారు. మహిళా సాధికారతకు ఇది ఆదర్శవంతమైన నమూనాగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో బస్సుల నిర్వహణ వల్ల టీజీఆర్టీసీలో బస్సుల కొరత కొంతవరకు తీరడంతో పాటు మహిళలకు దీర్ఘకాలిక ఆదాయ వనరు ఏర్పడుతుందని ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మణికొండలో వర్షపు నీటితో రోడ్లు జలమయం

## - అపార్ట్‌మెంట్ సెల్లార్లు మునిగిపోవడంతో ప్రజల ఆందోళన

రాజేంద్రనగర్, జూన్ 09 ( వార్త వేదిక సూర్య ) :





భారీ వర్షాల కారణంగా మణికొండ ప్రాంతంలోని జయశంకర్ పార్క్ నుంచి ఎం.జీ. పార్క్ వరకు ఉన్న ప్రధాన రహదారిపై డ్రైనేజీ నీరు, వరద నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డంతా నీటితో నిండిపోవడంతో వాహనదారులు, పాదచారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. పరిసర అపార్ట్‌మెంట్ల సెల్లార్లలోకి భారీగా వర్షపు నీరు చేరడంతో నివాసితులు ఆందోళన చెందుతున్నారు. ఎం.జీ. పార్క్ నుంచి జయశంకర్ పార్క్ సమీపంలోని చిన్న చెరువు వరకు వెళ్లే వర్షపు నీటి కాలువ పూర్తిగా మట్టితో నిండిపోవడం సమస్యకు ప్రధాన కారణంగా స్థానికులు పేర్కొంటున్నారు. రోడ్ నెం. 30, అల్కాపూర్ టౌన్‌షిప్‌లో కొత్త డ్రైనేజీ లైన్ నిర్మాణం కోసం తవ్విన మట్టిని సకాలంలో తొలగించకపోవడంతో వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి నీరు నిలిచిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కాలువలో పేరుకుపోయిన మట్టిని తొలగించి, నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.




# భద్రత చర్యలు చేపట్టని కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలి

## ధ్వంసమైన ఇంటిని పరిశీలించిన సిపిఎం నాయకులు



నల్లగొండ బ్యూరో, జూన్ 9 (వార్తా వేదిక సూర్య )

మునుగోడు రోడ్డు హౌసింగ్ బోర్డ్ లో గల ఇంటి పై బాంబ్ బ్లాస్ట్ ద్వారా ధ్వంసమైన ఇంటికి నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో ధ్వంసమైన ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. కాంట్రాక్టర్ భద్రతా చర్యలు చేపట్టకుండా బాంబ్ బ్లాస్టింగ్ చేయడం వలన గుట్ట కింది భాగంలో ఉన్న ఇండ్లపై రాళ్లు పడి సుమారు నాలుగు ఇల్లు ధ్వంసం అయ్యాయని అన్నారు. ఒక ఇంటి స్లాబ్ పేచ్చులు ఊడిపోయాయని, ఇంకో ఇంటి రేకులు పగిలాయని, ఒక ఇంటి బాత్రూం రేకులు పగిలి ఇంట్లో మనుషుల కు గాయాలయ్యాయని అన్నారు. రోడ్డు నిర్మాణం కోసం బాంబ్ బ్లాస్టింగ్ చేస్తున్న సందర్భం లో చుట్టుపక్కల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని ఆరోపించారు. నష్టపోయిన కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని, నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు అవుట రవీందర్, దండెంపల్లి సరోజ, కన్నేకంటి సత్యనారాయణ, స్థానికులు కళ్లెం బుచ్చిరెడ్డి, కొల్లోజు శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగి, ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం కావాలి

### ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

### ఇందిరా మహిళా శక్తి మహాసభకు వెళ్లే బస్సును జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ బ్యూరో, జూన్ 9 (వార్తా వేదిక సూర్య )

మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగి, ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం కావాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆకాంక్షించారు. మంగళవారం హైదరాబాద్ లో జరిగే ఇందిరా మహిళా శక్తి మహాసభ కార్యక్రమానికి వెళ్తున్న బస్సును నకిరేకల్ పట్టణం లో ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారతే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధన దిశగా కృషి చేయాలి

### అడిషనల్ ఎస్పీ రమేష్

నల్లగొండ బ్యూరో, జూన్ 9 (వార్తా వేదిక సూర్య )








విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధన దిశగా కృషి చేయాలని నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీ రమేష్ సూచించారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని లయన్స్ భవన్ లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభ కు పురస్కారం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే సరైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యాన్ని సాధించేందుకు అనుక్షణం తపిస్తూ చదవాలని సూచించారు. అనంతరం జిల్లాలోని 33 మండలాల్లో మండల టాపర్ గా నిలిచిన విద్యార్థులకు మోమెంటో, శాలువా సన్మానం, సర్టిఫికెట్ అదేవిధంగా 1000 క్యాష్ బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నేషనల్ ట్రెజరర్ నూనె సుదర్శన్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి తల్లిదండ్రులకు, మీ పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తేవాలని అదేవిధంగా ఉన్నత శిఖరాలకు చేరుకునేం దుకు అనుక్షణం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్ ప్రెసిడెంట్ కోట సరిత, నేషనల్ డైరెక్టర్ కోట్ల సాయికిరణ్, రీజియన్ సెక్రటరీ గూడూరు అంజిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ నారాయణ కవిత, రవీంద్ర చారి, మాధవి, బాలు, నాగేశ్వరావు, లక్ష్మణ్, సరస్వతి, భీష్మాచార్య, విజయ్, భాస్కరరావు, గోపాల్ రావు, వెంకటేశ్వరరావు, సమీర్ బాబా, సురేష్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆఫీస్ లో నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ మీటింగ్





జిల్లా కలెక్టర్ తో కలిసి నిర్వహించిన జిల్లా ఎస్పీ...

నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 9 ( వార్త వేదిక సూర్య)

నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్ తో కలిసి ఎన్ సి ఓ ఆర్ డి మీటింగ్ ని జిల్లాలో ఉన్న ఎక్సైజ్ ఆఫీసర్స్ ఫారెస్ట్ ఆఫీసర్స్ మరియు రిహాబిటేషన్ సెంటర్ కి సంబంధించిన వారితోటి మరియు పోలీస్ సిబ్బంది తోటి మాదక ద్రవ్యాల వాడక నిషేధంపై మరియు వ్యవసాయ పొలాలలో గాంజాను సాగు చేసే నిషేధంపై జిల్లాలో ఉన్న డిస్టిక్ ఆఫీసర్స్ అందరికీ పలు సూచనలు సలహాలు జిల్లా కలెక్టర్ సమక్షంలో చేయడం జరిగింది

ఒకవేళ గాంజా ఎవరన్నా వ్యవసాయ పొలంలో సాగు చేస్తున్నట్లు కనిపించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే స్కీమ్స్ లను అన్నిటిని ఆపివేయాల్సిందిగా తెలిపారు మీకు మాదక ద్రవ్యాల వాడకంపై మరియు గాంజా సాగుపై ఎలాంటి ఇన్ఫర్మేషన్ ఉన్న పోలీస్ ఆఫీసర్ తోటి కోఆర్డినేషన్ చేసి వారిపై ఉక్కు పాదం మోపాలని నాగర్ కర్నూల్ జిల్లాలో ఎలాంటి మాదకద్రవ్యాలను వాడకుండా రాష్ట్రంలో ముందంజలో ఉండాలని జిల్లా ఆఫీసర్ కి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది



# దేవరకొండ సీఐ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ బ్యూరో జూన్ 9 వార్తవేదిక సూర్య

నల్లగొండ జిల్లా పోలీసు శాఖలో పరిపాలనా పనితీరు, కేసుల దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ దేవరకొండ సీఐ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు

ఈ సందర్భంగా కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రేవ్ కేసుల క్రైమ్ ఫైల్స్, పెండింగ్ కేసుల రికార్డులు, ఇతర దర్యాప్తు సంబంధిత ఫైల్స్‌ను సవివరంగా పరిశీలించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు

అలాగే హత్యలు, దోపిడీలు, మహిళలు మరియు చిన్నారులపై నేరాలు, సైబర్ నేరాలకు సంబంధించిన కేసుల దర్యాప్తు పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ కేసులను త్వరితగతిన ఛేదించాలని, ప్రతి కేసులో పటిష్టమైన ఆధారాలు సేకరించి నిందితులకు చట్టపరమైన శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు

సీసీటీఎన్ఎస్ నమోదు విధానం, డిజిటల్ రికార్డుల నిర్వహణ, కోర్టు డిస్పోజల్ కేసుల ఫాలోఅప్, వారెంట్ల అమలు తదితర అంశాలపై కూడా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ప్రజలకు పోలీసు శాఖపై మరింత నమ్మకం పెరిగేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు

శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు

ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసరావు, సీఐ వెంకట్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలుపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి

## ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నల్లగొండ బ్యూరో, జూన్ 9 (వార్తా వేదిక సూర్య )

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగిన వడ్ల కొనుగోలు ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా ఏదేదో మాట్లాడుతున్నారని, ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శించారు. పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో సేకరించిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కేంద్రం కొనుగోలు చేస్తోంది. కానీ తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయడం లేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా రైతులను మోసం చేస్తున్న పార్టీ బిజెపి అని ఈ విషయాన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇక్కడి బీజేపీ నాయకులు రాజకీయ విమర్శలు తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎలాంటి స్పష్టమైన హామీ కేంద్రం నుండి తీసుకురాలేక పోయారని ఆరోపించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు అండగా నిలుస్తూ, రాష్ట్రంలో పండిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. జూన్ 17 వ తేదీలోపు రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం కూడా స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ విషయంలో ముఖ్యమంత్రి మహారాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసినా, అక్కడి ప్రభుత్వం ఇప్పటివరకు సానుకూలంగా స్పందించలేదు. అయినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నీరు అందకపోయినా, రైతులు కష్టపడి పెద్ద ఎత్తున ధాన్యం ఉత్పత్తి చేసి రాష్ట్రాన్ని వ్యవసాయ రంగంలో ముందంజ లో నిలిపారని పేర్కొన్నారు.

# వంటగ్యాస్ ధరలను పెంచి ప్రజలపై బండ భారం మోపడం బీజేపీ ప్రభుత్వ అసమర్థతే

## ఖాళీ గ్యాస్ సిలిండర్ ల తో పి.ఓ.డబ్ల్యూ (ప్రగతిశీల మహిళా సంఘం) నిరసన




నల్లగొండ బ్యూరో, జూన్ 9 (వార్తా వేదిక సూర్య )

కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం సామాన్యులపై ధరల భారాన్ని, మరోవైపు పన్నుల భారాన్ని మోపి జేబులు కొల్లగొడుతుందని ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అనేక సార్లు పెంచిన వంటగ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని, నార్కట్ పల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో ఖాళీ సిలిండర్ల తో పి.ఓ.డబ్ల్యూ ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ.. గృహ వినియోగ యల్.పీ.జీ సిలిండర్లపై రూ.29, రూ.,లు పెంచడం పేదల జీవితాలపై ఆర్థిక దాడి చేయడమేనని అన్నారు. యుద్ధాల పేరుతో నిత్యావసర ధరలు పెంచుకుంటూ పోతే, పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక స్థితి కుదేలవుతుందని మండిపడ్డారు. సామ్రాజ్యవాద, పెట్టుబడి దేశాలు ప్రపంచ మార్కెట్ విస్తరణ కోసం, అయిల్ నిక్షేపాలు, కనిజ, సహజ వనరుల దోపిడి కోసం చిన్నదేశాలపై అత్యంత క్రూరంగా వైమానిక దాడులు చేస్తూ ప్రపంచ శాంతికి విఘాతం చేస్తుంటే భారత ప్రధాని యుద్ధాల నివారణపై నోరువిప్పక పోవడం అసమర్థతకు నిదర్శనం అన్నారు. సామ్రాజ్య వాద దేశాల మధ్య యుద్ధాల ప్రభావం ఆర్థిక వ్యవస్థను విధ్వాంసం చేస్తుందని, పకృతి సహజ వనరులను కోల్పోతామని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన పన్నెండేళ్లలో ఇప్పటికే అనేకసార్లు గ్యాస్, ఆయిల్ ధరలు పెంచిందని మండిపడ్డారు. మళ్ళీ వినియోగదారులపై అధికంగా గ్యాస్ ధరలు పెంచుతున్నారని అన్నారు. దేశ ప్రజలపై అధిక భారాలను మోపాలనే మోడీ ప్రభుత్వ ఆలోచనను వెనక్కి తీసుకొని పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని అన్నారు. హిందువుల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం నిత్యావసర ధరలు పెంచి దేశంలో ఉన్నా 80%మంది హిందువులను లూటి చేస్తుందని అన్నారు.

దేశభక్తి అంటే ప్రజల ఆస్తులను లూటి చేయడం కాదని, ప్రజల ఆర్థిక అభివృద్ధిని సాధించడం అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పి.ఓ.డబ్ల్యూ తోడుసు జయలక్ష్మి, చిరమెని చంద్రకళ, మట్టిపెల్లి యాదమ్మ, మీడిదొడ్డి సోమమ్మా, మీడిదొడ్డి సునీత, పజ్జూరు పద్మ, కొప్పుల రజిత, చింతల అనిత, షేక్ జరీనా తదితరులు పాల్గొన్నారు.

VVS_PAGE06_Mana Telengana-685-Main.qxd 10-06-2026 01:06 Page 1


www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
మంగళవారం
జూన్ 10, 2026
సంపుటి : 2 సంచిక : 21
Follow:

# పాలమాకులలో రూ.1.56 కోట్ల పొదుపు సంఘాల నిధుల కుంభకోణం!




### - మహిళల సంతకాలు, వేలిముద్రలు ఫోర్జరీ చేసి రుణాల మళ్లింపు..
### - హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారి (NH-44)పై బాధితుల రాస్తారోకో..





**రాజేంద్రనగర్, జూన్ 09 ( వార్త వేదిక సూర్య ) :**
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలో మహిళా పొదుపు సంఘాల నిధుల భారీ దుర్వినియోగం తీవ్ర సంచలనం సృష్టించింది. నిరుపేద మహిళలు రూపాయి రూపాయి కూడబెట్టుకున్న పొదుపు సొమ్మును కొందరు కేటాయించుకోవడంతో బాధితులు రోడ్డెక్కారు. సుమారు రూ.1.56 కోట్ల మేర నిధులు అక్రమంగా మళ్లినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలోని మహిళా పొదుపు సంఘాల సభ్యులకు కనీసం సమాచారం లేకుండా, వారికి తెలియకుండానే వారి పేర్లపై భారీగా రుణాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం మహిళల సంతకాలను, వేలిముద్రలను దుర్వినియోగం చేస్తూ పెద్ద ఎత్తున నిధులను అక్రమంగా మళ్లించినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. తమకు ఎలాంటి సంబంధం లేకుండానే తమ పేర్లపై అప్పులు చూపిస్తుండటంతో మహిళలు దిగ్భ్రాంతికి గురయ్యారు. తమ కష్టార్జితం మాయమైందని, న్యాయం చేయాలంటూ ఆగ్రహించిన బాధిత



మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి హైదరా బాద్--బెంగళూరు జాతీయ రహదారి ( ఎన్ హెచ్ -44) పై బైఠాయించారు. అక్రమార్కులకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. దీంతో జాతీయ రహదారిపై వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయి, కొంతసేపు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే మున్సిపల్/మండల అధికా రులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చలు జరిపారు. ఈ కుంభకోణంపై పూర్తి స్థాయి విచారణ చేపడతామని, మహిళలను మోసం చేసిన బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారుల హామీతో మహిళలు ఆందోళన విరమించారు. తమ డబ్బులు తమకు తిరిగి ఇప్పించి, న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదని బాధిత మహిళలు స్పష్టం చేశారు. పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని, తమ డబ్బులు తమకు తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేస్తున్న మహిళలకు అధికారులు హామీ ఇచ్చారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని.. జాతీయ విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ కె. జి. బాలకృష్ణన్ కు వినతి



### బిషప్ దుర్గం ప్రభాకర్

**నల్లగొండ బ్యూరో, జూన్ 9 (వార్తా వేదిక సూర్య ) :**
న్యూఢిల్లీ డా. బి. ఆర్. అంబేద్కర్ భవన్ లో దళిత క్రైస్తవులకు షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) హోదా కల్పించాలని కోరుతూ భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ కె. జి.బాలకృష్ణన్ కు తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు బి. ఆర్. యస్ క్రైస్తవ రాష్ట్ర నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ న్యూ డిల్లీ లో డా. బి. ఆర్.అంబేద్కర్ భవన్ లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ.. దళిత క్రైస్తవులు మతం మారినప్పటికీ వారి సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన వెనుకబాటుతనం తొలగిపోలేదని, రాజ్యాంగం కల్పించిన సామాజిక న్యాయం వారికి కూడా అందేలా ఎస్సీ హోదా కల్పించాలని కోరారు. దళిత క్రైస్తవులు ఎదుర్కొంటున్న వివక్ష, అవకాశాల కొరత, విద్యా మరియు ఉద్యోగ రంగాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను కమిషన్ దృష్టికి తీసుకువెళ్లాను అనీ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించడం ద్వారా వారికి విద్య, ఉపాధి, సంక్షేమ పథకాలలో సమాన అవకాశాలు లభిస్తాయని, ఇది సామాజిక న్యాయం సాధనలో కీలక అడుగుగా నిలుస్తుందని ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకునే విదంగా చొర్వ చూపాలని వారిని కోరాము అన్నారు.

# మైలార్‌దేవ్‌పల్లి యూపీహెచ్‌సీని సందర్శించిన బీఆర్ఎస్ నేతలు

### - రోగులకు పండ్లు, మంచినీరు పంపిణీ చేసిన ఎస్. వెంకటేష్



**రాజేంద్రనగర్, జూన్ 09 ( వార్త వేదిక సూర్య ) :**
ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వ దవాఖానాలు నిర్లక్ష్యానికి గురై దయనీయ పరిస్థితుల్లో కొనసాగుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)లో సరైన మౌలిక వసతులు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు.
బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి ఆసుపత్రిని సందర్శించిన వెంకటేష్ అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వైద్య సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పూర్తిగా లోపించిందని, విద్యుత్ సరఫరా లేకపోవడంతో మండుటెండల్లో వచ్చే రోగులు ఉక్కపోతతో అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.
ఆసుపత్రిలో ఫ్యాన్లు పనిచేయకపోవడం, సరైన వెలుతురు లేకపోవడం వల్ల రోగులతో పాటు వైద్య సిబ్బంది కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ దవాఖానాల్లో కనీస సౌకర్యాలు లేకపోవడం విచారకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితిని ఒక్కసారి పరిశీలించాలి. వైద్యం కోసం వచ్చే పేద ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం బాధాకరం. రోగులకు ఇబ్బందులు కలగకుండా తక్షణమే మౌలిక వసతులు కల్పించి ఆసుపత్రి పరిస్థితిని మెరుగుపర్చాలి అని వెంకటేష్ డిమాండ్ చేశారు.అనంతరం ఆసుపత్రికి వచ్చిన రోగులకు మంచినీరు, పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్ ముదిరాజ్, రాము యాదవ్, రాఘవేందర్ యాదవ్, రాజేష్ యాదవ్, మైసిరెడ్డి, అరుణ రెడ్డి, సరిత మహేష్, కొంపల్లి జగదీష్, అశోక్ కుమార్, ప్రవీణ్, వెంకటరమణ, యాదగిరి, భాస్కర్, అనిల్, నాని, చారి, రవి, రిషి తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి పనులకు రూ. 2000 వేల కోట్లు మంజూరు

### సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు ఇబ్రహీం


**కూకట్ పల్లి, జూన్ 09 (వార్త వేదిక సూర్య) :**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను రాత్రిం బావళ్ళు నిద్ర హారం లేకుండా వారం రోజుల పాటు హహర్నిశలు కష్టపడి సభను భారీ ఎత్తున విజయవంతం చేసిన పీఏసీ చైర్మన్ శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరేకపూడి గాంధీ ని మంగళవారం ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇబ్రహీం మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇబ్రహీం మాట్లాడుతూ శేర్లింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎల్లవేళలా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు.

# దివ్యాంగులకు అండగా ఉంటూ ఆర్థిక సహాయం అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

### మెరుగు శివకృష్ణ చొరవతో దివ్యాంగునికి కృత్రిమ కాలు అందజేత



**కూకట్ పల్లి, జూన్ 09 (వార్త వేదిక సూర్య) :**
కుత్బుల్లాపూర్‌కు చెందిన దస్తగిరి ప్రమాదంలో తన కుడి కాలును కోల్పోయి చాలా కాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారు. రోజువారీ పనులు చేసుకోవడంలో కూడా కష్టాలు పడుతున్న ఆయన పరిస్థితిని తెలుసుకున్న తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగు శివకృష్ణ వెంటనే స్పందించారు. దస్తగిరికి అవసరమైన సహాయం అందిం చేందుకు భారత్ వికాస్ పరిషత్ వికలాంగుల పునర్వసతి కేంద్రం ట్రస్ట్‌ను సంప్రదించి, కృత్రిమ కుడి కాలు (ఆర్టిఫిషియల్ రైట్ లెగ్) అందేలా చర్యలు చేపట్టారు. శివకృష్ణ చొరవతో దస్తగిరికి కృత్రిమ కాలు అందడంతో ఆయన జీవితంలో కొత్త ఆశలు చిగురించాయి. ఇకపై రోజువారీ పనులను మరింత సులభంగా నిర్వహించుకునే అవకాశం లభించింది. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి న్యూ శక్తి దివ్యాంగుల సంఘం ప్రధాన కార్యదర్శి టి. చిరంజీవి, జవహర్‌నగర్ బలగంటి సీఈవో చింతల విజయ్ కుమార్, జినుక రఘు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కూకట్ పల్లి భారత్ వికాస్ ట్రస్ట్ మేనేజర్ నరేంద్ర, సంధ్య, టెక్నీషియన్ రఘు, మధు, స్వామి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెరుగు శివకృష్ణ మాట్లాడుతూ, సమాజంలో ఇంకా అనేక మంది దివ్యాంగులు సహాయం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి పేద కుటుంబాలకు చెందిన దివ్యాంగులకు విద్య, ఉపాధి, వైద్యం, వివాహం వంటి అంశాల్లో ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన భారత్ వికాస్ ట్రస్ట్‌కు వికలాంగుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అవసరంలో ఉన్న ప్రతి దివ్యాంగుడికి అండగా నిలవడం మనందరి సామాజిక బాధ్యత అని మెరుగు శివకృష్ణ పేర్కొన్నారు.

Follow:

బుధవారం
జూన్ 10, 2026
సంపుటి : 2, సంచిక : 21

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

GENERAL NEWS
https://epaper.vaarthavedhikasurya.com



# పరిపాలన చేతకాక ఎదురుదాడికి దిగుతున్న ముఖ్యమంత్రి

- నయా హిట్లర్ రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది
- మీడియా సమావేశంలో బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూరా నర్సయ్య గౌడ్



**(యాదాద్రి భువనగిరి బ్యూరో), జూన్ 9 (వార్తా వేదిక సూర్య) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు ఆడలేక మద్దెల ఓడు చందంగా తయారైంది. అని బిజెపి రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మంగళవారం నాడు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. కానీ వాటిని అమలు చేసే దమ్ము, ధైర్యం లేకపోవడంతో ఇప్పుడు బీజేపీని తిట్టడం, కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడం, కిషన్ రెడ్డి గారిని లక్ష్యంగా చేసుకోవడం మాత్రమే పనిగా పెట్టుకు న్నారన్నారు. అధికారంలోకి రాకముందు హిట్లర్ లా హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై హిట్లర్ తరహా పాలన చేస్తున్నారు అని ఆరోపించారు. ఇటీవల రేవంత్ రెడ్డి తనను తాను "హిట్లర్"గా అభివర్ణించుకోవడం అత్యంత బాధాకరం. ప్రపంచ చరిత్రలో కోట్లాది మంది ప్రాణాలు బలిగొన్న ఒక నియంతను స్ఫూర్తిగా చెప్పుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న ముఖ్యమంత్రికి తగదు. తెలంగాణ కోసం మూడు తరాలు పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం. తెలంగాణ ప్రజలు అహంకార రాజకీయాలను సహించరని కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

ప్రతిరోజూ తెలంగాణే దేశాన్ని పోషిస్తోందని, తామే అత్యధిక పన్నులు చెల్లిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెబుతున్నారు. కానీ వాస్తవాలు మాట్లాడితే తెలంగాణకు జీఎస్టీ వసూళ్లలో ఒకప్పుడు దేశంలో ఏడో స్థానం ఉండేది. ప్రస్తుతం తొమ్మిదో స్థానానికి పడిపోయింది. దేశానికి జీఎస్టీ రూపంలో వచ్చే సుమారు రూ.22 లక్షల కోట్ల ఆదాయంలో మహారాష్ట్ర 21 శాతం వాటాతో మొదటి స్థానంలో ఉంది. కర్ణాటక, గుజరాత్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, హర్యానా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు తెలంగాణ కంటే ముందున్నాయి. తెలంగాణ ప్రస్తుతం సుమారు రూ.63 వేల కోట్ల జీఎస్టీ వసూళ్లతో తొమ్మిదో స్థానంలో ఉంది. అని విమర్శించారు. ఈరోజు రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు అయినా కేంద్రం చేయాలి, నిధులు కేంద్రం ఇవ్వాలి. రీజినల్ రింగ్ రోడ్ కావాలన్నా కేంద్రం ఇవ్వాలి. మెట్రో రైలు కావాలన్నా కేంద్రం ఇవ్వాలి. రైల్వే లైన్లు కావాలన్నా కేంద్రం ఇవ్వాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన భూసేకరణ కూడా చేయలేకపోతోంది. రూ.33 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్ నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా, భూసేకరణలో రాష్ట్రం విఫలమైంది. రింగ్ రైల్ ప్రాజెక్టుకు కూడా రైల్వే శాఖ సిద్ధంగా ఉన్నా కనీస సహకారం ఇవ్వడం లేదు. మాటిమాటికి కేంద్రాన్ని విమర్శించే ముఖ్యమంత్రి గారికి నేను ఒక ప్రశ్న అడుగుతున్నాను. ఈరోజు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం 110 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుంటే, అందులో తెలంగాణ రైతుల నుంచి సుమారు 60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తోంది. రైతులను ఆదుకోవడంలో మోదీ ప్రభుత్వం చేస్తున్న సహకారాన్ని ఎందుకు గుర్తించరు? ఇంకో వైపు ఉత్తర-దక్షిణ విభజన రాజకీయాలు చేయడం కాంగ్రెస్‌కు అలవాటైంది. దేశ రాష్ట్రపతి ఒడిశా నుంచి వచ్చారు. ఉపరాష్ట్రపతి తమిళనాడు నుంచి వచ్చారు. ప్రధానమంత్రి గుజరాత్ నుంచి వచ్చారంటూ.. నార్త్, సౌత్, ఈస్ట్, వెస్ట్ అనే విభజనలు సృష్టించడం ఒక ముఖ్యమంత్రికి తగదని హెచ్చరిస్తున్నాం. భారతదేశం అంటే ఒకే దేశం, ఒకే ఆత్మ అనేది గుర్తుంచుకోవాలి. బీజేపీ తెలంగాణకు ఏమి చేసిందని అడిగే వారికి చర్చకు మేము సిద్ధం. మీ మొత్తం మంత్రివర్గం వచ్చినా నేను ఒక్కడినే సరిపోతాను. లెక్కలతో సహా మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నాను. కాంగ్రెస్ పాలనలో దశాబ్దాల పాటు తెలంగాణలో కేవలం 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారులు మాత్రమే ఉండగా, మోదీ ప్రభుత్వ పాలనలో దాదాపు 2,800 కిలోమీటర్ల కొత్త జాతీయ రహదారులు తెలంగాణకు వచ్చాయి.. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని దశాబ్దాల పాటు పాలించినా తెలంగాణకు ఒక్క ఎయిమ్స్ కూడా ఇవ్వలేదు. కానీ మోదీ గారు ఎయిమ్స్ మంజూరు చేశారు. వరంగల్ మామునూరు విమానాశ్రయం, ఆదిలాబాద్ విమానాశ్రయం అభివృద్ధికి కేంద్రం సిద్ధంగా ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ కూడా పూర్తిచేయలేకపోతోంది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు గురించి మాట్లాడే కాంగ్రెస్ నాయకులు, తెలంగాణలో పదేళ్లు, మహారాష్ట్రలో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు కనీసం ఒక పునాది రాయి కూడా ఎందుకు వేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలిఢిల్లీలోకి వెళ్లి కేంద్రం సహాయం కోరుతూ, తెలంగాణకు వచ్చాక కేంద్రాన్ని విమర్శించడం కాంగ్రెస్‌కు అలవాటైపోయింది. ముఖ్యమంత్రి పదవి అనేది దేవుడు ఇచ్చిన వరం. ఆ పదవిని ప్రజలకు సేవ చేయడానికి ఉపయోగించాలి. కానీ రోజుకు 24 గంటలు, ఏడాది పొడవునా దేశాభివృద్ధి కోసం కష్టపడుతున్న ప్రధాని నరేంద్ర మోదీ గారిపై, బీజేపీపై అవాకులు-చెవాకులు పేల్చడం మంచిది కాదు. బీజేపీ నాయకులకు కూడా ముఖ్యమంత్రి రేవంత్ లాంటి భాష రాదని కాదు, విమర్శలు చేయడం చేతకాదని కాదు. కానీ మేము సంస్కారంతో కూడిన రాజకీయాలను నమ్ముతాం. అయినప్పటికీ వ్యక్తిగత దూషణలు, తిట్ల రాజకీయాలు కొనసాగితే బీజేపీ నాయకులు కూడా తగిన విధంగా సమాధానం చెప్పగలరని గుర్తుంచుకో వాలి. తెలంగాణకు మోదీ ప్రభుత్వం ఏమిచ్చింది, ఎంత నిధులు ఇచ్చింది, ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది అనే అంశాలపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం. దమ్ము, ధైర్యం ఉంటే కాంగ్రెస్ నాయకులు కూడా ముందుకు రావాలి. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తు న్నారు. సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు తగిన రాజకీయ తీర్పు ఇవ్వడం ఖాయమని బూర నర్సయ్య గౌడ్ హెచ్చరించారు.




## పరేడ్ గ్రౌండ్ బయలు దేరిన మహిళ సమాఖ్య సంఘాల నాయకులు



**మోత్కూరు, జూన్ 09 ( వార్త వేదిక సూర్య):** ప్రజా పాలనబిబి ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళ సంఘాల అభివృద్ధి కొరకై నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సమాఖ్య సంఘాలకు బస్సులను కొనుగోలు చేసి తెలంగాణ ఆర్టీసీకి అప్పజెప్పే విధంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి తీరును మహిళా సమాఖ్య సంఘాల నాయకులు అభినందించారు. మంగళవారం మహిళ శక్తి పథకం ద్వారా మహిళలు ఎదిగేందుకు కృషి చేస్తున్న విధానంపై హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ సభ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి మహిళ సంఘాల నాయకులు పరేడ్ గ్రౌండ్ బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల మహిళ సమాఖ్య సంఘాల నాయకులు శైలజ, సంధ్యా ,రజిత ,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్



**వలిగొండ, జూన్ 09:( వార్తా వేదిక సూర్య)** :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో సర్వి రామనరసింహ అనారోగ్యంతో మరణించినారు. చిత్తాపురం గ్రామ సర్పంచ్ వల్లమాల మానస వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ తరపున 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పీసరి వెంకటరెడ్డి ,వార్డ్ సభ్యులు చేగురి మహేష్ పావని కొంతం లక్ష్మయ్య ,కొంతం యాదయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అవగాహన



**మోత్కూరు, జూన్ 09 ( వార్త వేదిక సూర్య ):** భారత ఎన్నికల సంఘం ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి చేపడుతున్న సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో బి.ఎల్ ఓ లు చురుకుగా పాల్గొనాలని భాజపా జిల్లా ఉపాధ్యక్షులు నీడ బోయిన యాదగిరి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని పాటిమట్ల గ్రామంలో ఇంటె ఇంటిన్సిన్ డివిజన్ పై భాజపా మండల శాఖ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో బి ఎల్ ఓ లతో సమన్వయం చేసుకుంటూ ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవసరమైన సహకారం అందించాలని కోరారు. అదేవిధంగా మరణించిన వారి పేర్లు, ద్వంద్వ (డబుల్) నమోదుల ఉన్న ఓట్లను గుర్తించి తొలగించే ప్రక్రియలో భాగస్వాములు కావాలన్నారు..

ఓటరు జాబితాపై ఏవైనా అభ్యంతరాలు, ఫిర్యాదులు ఉంటే సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ లకు తెలియజేయవచ్చని వివరించారు. ఒక పోలింగ్ బూత్‌లో ఓటర్ల సంఖ్య 1200 దాటినట్లయితే, ఓటర్ల సౌకర్యార్థం కొత్త పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించవచ్చని తెలిపారు. బి ఎల్ ఓ లతో సమన్వయంగా పనిచేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఖచ్చితమైన, పారదర్శకమైన సమగ్ర ఓటరు జాబితా తయారీనే లక్ష్యంగా తీసుకొని పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భాజపా మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్ మండల ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం, గుంటి సతీష్, నాయకులు నార్సింగ్ మహేష్, బండ నర్సింహ్మ, ఇట్టబోయిన ఆంజనేయులు, నాయిని ఉపేందర్, బత్తిని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలి


- రైతు సంఘం జిల్లా కార్యదర్శి జక్క దయాకర్ రెడ్డి



**మోత్కూరు, జూన్ 09 ( వార్త వేదిక సూర్య ):** ఇటీవల కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి జక్క దయాకర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కె.ఆర్ భవన్ లో మండల రైతు సంఘం 4వ, మహాసభ రైతు సంఘం మండల నాయకుడు మొగుళ్ళ తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు దయాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతులకు సకాలంలో రైతుబంధు అందించాలని, రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేయాలని, వ్యవసాయ మార్కెట్ లలో ఉన్న ధాన్యాన్ని తక్షణమే ఎగుమతి చేయాలని కోరారు. వర్షాకాలం సీజన్ వస్తున్న తరుణము రైతులందరికీ ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, పెంచిన మద్దతు ధరలను పున: పరిశీలించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకే మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులకు మద్దతు ధర కల్పించని యెడల జిల్లాలో రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం రైతు సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మొగుళ్ళ తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా పైళ్ళ సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దొండ ఎల్లయ్య, సహాయ కార్యదర్శిగా కడమంచి వీరస్వామి, కోశాధికారిగా కొమ్ము రాములు కార్యవర్గ సభ్యులు గా కళ్లెం నర్సయ్య, కొల్లు లక్ష్మయ్య, ఎర్రబాబు, బుశిపాక అంజయ్య, కట్కూరి జగన్మోహన్ రెడ్డి, మదూరి సోమిరెడ్డి, పంగ శ్రీహరి, నిలిగొండ అశోక్ , ఎన్నుకున్నట్లు అధ్యక్షులు తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, సహాయ కార్యదర్శి పులకరపు మల్లేశం బిసి హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు పెండెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు లేక.. వేడెక్కిన విద్యుత్ మీటర్లు

- మృగశిరలో మండుతున్న ఎండలు
- అధిక ఉష్ణోగ్రతలతో పెరిగిన విద్యుత్ వాడకం



**మోత్కూరు , జూన్ 09 (వార్త వేదిక సూర్య ):** తెలంగాణలో గత 3 నెలలుగా ఉష్ణోగ్రతలు పెరగడం, వర్షాల్లేక విద్యుత్ మీటర్లు సైతం వేడెక్కుతున్నాయి. దీంతో మోత్కూరు మున్సిపాలిటీతో పాటు, మండలంలోని ఆయా గ్రామాల్లో గృహ వినియోగదారుల విద్యుత్ బిల్లులు కాస్తా విపరీతంగా పెరిగాయి...ఇటు ఎండలు అధికమవ్వడం.. అటు వర్షాలు లేక ఏ ఇంట్లో చూసినా చల్లదనం కోసం ఫ్యాన్లు, కూలర్లు, ఏసి, ఫ్రిడ్జిలు వాడకం కాస్తా పెరగడంతో విద్యుత్ వాడకం పెరిగి బిల్లులు మోత మోగుతున్నాయి. కనీసం గత 3 నెలలుగా ఒక్క భారీ వర్షం కూడా లేకపోవడం, మృగశిర కార్తె వచ్చినా... తొలకరి కాస్తా పులకరించకపోవడంతో... వేడెక్కిన జనం చల్లదనం కోసం పడరాని పాట్లు పడుతున్నారు. మున్సిపాలిటీ తో పాటు, మండలంలో మొత్తం 11 వేల 285 మంది గృహ వినియోగదారులు ఉండగా, 5860 మంది ఇందిరమ్మ ఉచిత కరెంట్ (200 యూనిట్ల ఫ్రీ) పొందుతున్నారు. మార్చి నెల వాడకం సంబంధించి 200 మంది, ఏప్రిల్ లో 280 మంది, మే నెలలో సుమారు 400 మంది గృహ వినియోగదారులు 200 యూనిట్ల వాడకం దాటడంతో ఉచిత కరెంట్ కి కాస్తా అనర్హులు కాగా... బిల్లులు కొంచెం పెరిగి ఆర్థిక భారం అయ్యింది. 200 యూనిట్లు దాటి 1,2 యూనిట్ల వాడకం అయినా మొత్తం యూనిట్ల రీడింగ్ కి బిల్లు రావడంతో చాలా మంది గృహవినియోగదారులు అవాక్కయ్యారు. దీంతో ఈ నెల విద్యుత్ బిల్లులు చెల్లించక తప్పడం లేదు. కేవలం ఎండలు అధికం కావడం, వర్షాలు లేకపోవడం, వాతావరణం కాస్తా చల్లబడకపోవడంతో ఉచిత విద్యుత్ కాస్తా హై పై మారి డబ్బులు చెల్లించడంగా మారింది.

# ఎమ్మెల్యే మందుల సామేల్‌ను విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నాయకులకు లేదు



**మోత్కూరు, జూన్ 09 ( వార్త వేదిక సూర్య ):** మోత్కూరుబిబి రాజన్నగూడెం రోడ్డు విషయంలో బి.ఆర్.ఎస్ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మున్సిపల్ ఛైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ లు అన్నారు. మంగళవారం స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో సి.5 కాంట్రాక్ట్ సంస్థ కేటీఆర్ బంధువులకు 5కోట్ల 25 లక్షలకు అప్పజెప్పి 2023 లో ప్రభుత్వం మారటంతో కాంట్రాక్టర్ పనులు చేయకుండా తప్పించుపోయిన విషయం బి.ఆర్.ఎస్ నాయకులు కప్పిపుచ్చుకొని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సామేల్ ను విమర్శించే అర్హత లేని వారు కూడా స్థాయికి మించి ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తున్నారని ఇకపై చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. గత పదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో తుంగతుర్తి నియోజకవర్గంలో ఇసుక మాఫియాపై ప్రశ్నిస్తే కేసులు,హత్యలు,దాడులు,ఎన్నో అరాచకాలు చేసిన నాయకులను 2023 ఎమ్మెల్యే ఎన్నికల్లో 52 వేల ఓట్ల మెజార్టీ తో బి.ఆర్.ఎస్ అభ్యర్థిని తుంగతుర్తిలో ఓడ గొట్టిన సిగ్గు రాలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే గాదారి కిషోర్ మాయలో పడి కొంతమంది బి.ఆర్.ఎస్ నాయకులు మోత్కూరులో ఏదో అలజడి సృష్టించాలని చూస్తున్నారని పేర్కొన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రజాపాలనను నడిపిస్తూ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా పాలన,సంక్షేమం, అభివృద్ధి చేస్తున్న స్థానిక బహుజనుల ఆశాకిరణం మందుల సామేల్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ అభివృద్ధిలో రోడ్డు వెడల్పుతో మోత్కూరు మున్సిపాలిటీ సుందరంగా తీర్చిదిద్దిన ఘనత ఎమ్మెల్యే సామేల్ కే దక్కుతుందని, మాజీ ఎమ్మెల్యే కిషోర్ కమీషన్ల కోసం నాసిరకపు డివైడర్,చెరువు కట్ట(మినీ ట్యాంక్ బండ్)పేరుతో దోచుకున్న ఘనులు బి.ఆర్.ఎస్ పాలకులదే నాని అన్నారు. రాష్ట్రంలో నిరుపేదలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం,గ్యాస్ సబ్సిడీ,ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్సు,,రైతు రుణాలు మాఫీ,రైతులకు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ప్రజా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో స్థానిక మున్సిపల్ వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్,మహిళ కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడ్ల శ్రీను, కురిమిళ్ళ రాములు, సోషల్ మీడియా కన్వీనర్లు పాలోజు శేఖరాచారి, బందెల రవి తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
బుధవారం
జూన్ 10, 2026
సంపుటి : 2, సంచిక : 21
Follow:




## అప్పులు తీరుస్తూనే జన రంజకంగా ..

# ఇందిరమ్మ రాజ్యాన్ని నడిపిస్తున్నాం..

- గత ప్రభుత్వం చేసిన అప్పులకు రాష్ట్రం దివాలా తీసింది
- హరీష్ రావు, ప్రతిపక్ష పార్టీల విష ప్రచారాలు ప్రజలు తిప్పు కొట్టాలి
- కనురెప్ప పాటు కరెంట్ పోకుండా 18,546 మెగావాట్ల రికార్డు డిమాండ్ అధిగమించాం
- త్వరలోనే కోటి 15 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల 'ఇందిరమ్మ కుటుంబ భీమా
- భువనగిరిలో రూ. 11 కోట్ల విద్యుత్ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం
- శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




(యాదాద్రి భువనగిరి బ్యూరో ) జూన్ 9 వార్త వేదిక సూర్య : గత పాలకుల చేతకానితనం వల్ల రాష్ట్రంపై పడ్డ రూ. 8 లక్షల కోట్ల అప్పుల భారాల్ని మోస్తూ, ఏటా రూ. 76,000 కోట్లు అసలు, వడ్డీలు కడుతూనే.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ రాజ్యాన్ని నడిపిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. భువనగిరి సర్కిల్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రజల ఉద్దేశించి డిప్యూటీ సీఎం ప్రసంగించారు. రోజుకో అబద్ధం సృష్టిస్తూ, కట్టుకథలతో విషప్రచారం చేస్తున్న ప్రతిపక్షాల వైఖరిపై ఆయన నిప్పులు చెరిగారు. గత ఎన్నికలకు ముందు పీసీసీ అధ్యక్షుడిగా (ప్రస్తుత ముఖ్యమంత్రి) రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేతగా తాను సుదీర్ఘ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా వివరించారు.

### డిస్కంలను ముంచిన బీఆర్ఎస్.. ఆదుకున్న ఇందిరమ్మ ప్రభుత్వం!

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఉచిత కరెంట్ అని ఓట్లు దండుకుందే తప్ప, డిస్కంలకు నిధులు ఇవ్వకుండా అప్పులపాలు చేసిందని భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. "గత పాలకులు పెట్టిన బకాయిలను క్లియర్ చేస్తూ.. రాష్ట్రంలో 30 లక్షల వ్యవసాయ పంప్‌సెట్లకు అయ్యే విద్యుత్ ఖర్చు రూ. 14,000 కోట్లను మా ఆర్థిక శాఖ ద్వారా ప్రతి నెలా ప్రణాళికాబద్ధంగా డిస్కంలకు చెల్లిస్తున్నాం. ఉచిత కరెంట్ ఇవ్వడమే కాదు, క్వాలిటీ పవర్ సరఫరా చేస్తున్నామని వెల్లడించారు. 2023-24లో 15,000 మెగావాట్ల పీక్ డిమాండ్ ఉంటేనే చేతులెత్తేసిన గత పాలకుల నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ, తమ ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరంలో 18,546 మెగావాట్ల రికార్డు స్థాయి పీక్ డిమాండ్ నమోదైనప్పటికీ, కనురెప్ప పాటు కూడా కరెంట్ పోకుండా నిరంతర విద్యుత్తును అందించి ఘనత సాధించిందని కొనియాడారు. హరీష్ రావు వేస్తున్న అభాండాలను ప్రజలంతా గమనిస్తున్నారని, రోజుకో అబద్ధం తో కట్టు కథలల్లి విష ప్రచారం చేస్తున్న వారిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

### రూపాయి పన్ను పెంచకుండానే 'అద్భుత ప్రగతి'..

గత ప్రభుత్వం దోపిడీకే పరిమితమైతే, తాము ప్రజలపై ఒక్క రూపాయి కూడా అదనపు పన్ను భారం వేయకుండానే పాత వనరులతోనే సంక్షేమ విప్లవం తెచ్చామని డిప్యూటీ సీఎం వివరించారు: మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణంతో పాటు వడ్డీ లేని రుణాల కింద కేవలం రెండున్నరేళ్లలోనే రూ. 67,000 కోట్ల రుణాలు అందించాం. భువనగిరి గడ్డ వేదికగా చెబుతున్నాం. ఐదేళ్లలో దీనిని రూ. 1.25 లక్షల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను రాష్ట్రంలోని మహిళలందరికీ అందిస్తామన్నారు . మహిళా సంఘాల ద్వారానే బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీలో తిప్పేలా విప్లవాత్మక నిర్ణయం ప్రజా ప్రభుత్వం తీసుకున్నదని వివరించారు. రాష్ట్రంలోని కోటి 6 లక్షల పేద కుటుంబాలకు ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున రూ. 50-55 విలువైన సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్న ఘనత మాదే. పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలకులు ఈ పని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నిర్వీర్యం చేసిన టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి, కొద్ది రోజుల్లోనే 76,000 ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలు అందజేశాం. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన రూ. 5,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను క్రమ పద్ధతిలో విడుదల చేస్తున్నాం. ఇకపై దళారీల ప్రమేయం లేకుండా ఈ నిధులను నేరుగా విద్యార్థుల ఖాతాలకే జమ చేయాలని యోచిస్తున్నాం.




### డబుల్ బెడ్‌రూమ్ పేరిట కేసీఆర్ మోసం.. రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు!

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో గత ప్రభుత్వం పేదలను దారుణంగా మోసం చేసిందని, ఆ సొమ్మంతా వారి ఇళ్లకే పోయిందని భట్టి విమర్శించారు. దానికి భిన్నంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు లేని ప్రతి పేదవానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, మొదటి విడతలోనే రూ. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. ఈ ఏడాది కూడా ప్రతి నియోజకవర్గానికి అదనంగా మరో 2,000 ఇళ్లను కేటాయించబోతున్నట్లు హామీ ఇచ్చారు.

### కోటి 15 లక్షల కుటుంబాలకు 'ఇందిరమ్మ కుటుంబ భీమా'

దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు కులమతాలతీతంగా ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే రూ. 5 లక్షల ధీమా కల్పించేలా 'ఇందిరమ్మ కుటుంబ భీమా' పథకాన్ని త్వరలోనే ప్రారంభించబోతున్నామని భట్టి విక్రమార్క ఒక భారీ ప్రకటన చేశారు. సీఎం నుంచి మంత్రుల వరకు రోజుకు 18 గంటలు శ్రమిస్తుంటే, ఓర్వలేక ప్రతిపక్షాలు కుళ్లు రాజకీయాలు చేస్తున్నాయని భట్టి మండిపడ్డారు. ప్రతిపక్షాల అప్పుల భారం లేకుంటే ఈపాటికి తెలంగాణ దశ, దిశ మారిపోయేదన్నారు. కాగా, బసవపురం భూ నిర్వాసితుల సమస్యలను ప్రస్తావిస్తూ, వారికి పరిహారం త్వరగా అందేలా తక్షణ చర్యలు తీసుకుంటానని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

### విద్యుత్ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

టీజీ ఎస్పీడీసీఎల్ (౧+తూణజూ) యాదాద్రి భువనగిరి జిల్లా సర్కిల్ పరిధిలో, భువనగిరి పట్టణంలోని ఓంకార్ థియేటర్ పక్కన ₹5.83 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన సర్కిల్ కార్యాలయ భవనాన్ని ఉప ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. భూదాన్ పోచంపల్లి మండలం వంకమామిడి గ్రామంలో ₹2.67 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను కూడా ఈ సర్కిల్ కార్యాలయం నుంచే రిమోట్ ద్వారా ప్రారంభిస్తారు. ఈ సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడం వల్ల సుమారు 1,279 మంది రైతులకు నాణ్యమైన విద్యుత్ అంది లబ్ధి చేకూరుతుంది.

భువనగిరి మండలం హనుమపురం గ్రామంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఎదురుగా ₹2.03 కోట్లతో నిర్మించనున్న 'స్టోర్ కాంప్లెక్స్'కు, అలాగే వలిగొండ మండలం నర్సాపూర్ గ్రామంలో ₹3.52 కోట్లతో చేపట్టనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు.

భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..భువనగిరి నియోజకవర్గ ప్రజలకు, రైతులకు కరెంట్ సమస్య తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతనే నూతన 33/11 సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, ఇట్టి సబ్ స్టేషన్ లు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 5 కోట్ల తోటి నూతన ౧+తూణజూ సర్కిల్ ఆఫీస్ ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యుత్ స్టోరేజ్ గోడౌన్స్ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్నందున భువనగిరి లోని స్టోరేజ్ మొత్తం నల్లగొండ స్టోరేజ్ లో చేయాల్సి ఉందన్నే విషయాన్ని గుర్తించి భువనగిరి నియోజకవర్గంలోనే నూతన స్టోర్స్ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు.దాదాపు 8 సబ్ స్టేషన్ లు త్వరలో ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని , తదనుగుణంగా భువనగిరి లో నిరంతర విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండదన్నారు. గత పాలనలో ఒక్క సబ్ స్టేషన్ కూడా మంజూరు చేయలేదని, ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత 10 నూతన సబ్ స్టేషన్ లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.

శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ... రైతులకు అవసరమైన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ కనెక్షన్లు అందించేలా చూడాలని అన్నారు. నూతన సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసుకోవడం భువనగిరి నియోజకవర్గ ప్రజలకు ఒక గొప్ప వరం అని అన్నారు. నూతన సబ్ స్టేషన్ ల ద్వారా విద్యుత్ అంతరాయం ఉండదన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, టీజిఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్ ఐ.ఏ.ఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి, తడక వెంకటేశం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, ఇతర ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన మాజీ ఎంపీటీసీ



రామన్నపేట,జూన్ 9 (వార్త వేదిక సూర్య) : రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన లవణం శ్రీను అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. మృతదేహాన్ని మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాల్వేరు అశోక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్, డీసీఎంఎస్ జిల్లా మాజీ డైరెక్టర్ జెల్ల వెంకటేష్, లవణం సాయి, లవణం పాండు, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్రం

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి



భువనగిరి, జూన్ 09 , (వార్త వేధిక సూర్య ): రెండు సార్లు గ్యాస్ ధరలు పెంచి సామాన్య మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని యాదాద్రి భువనగిరి జిల్లా కు చెందిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు . కేంద్ర ప్రభుత్వం ఇట్లా ఇష్టం వచ్చిన రీతిలో గ్యాస్ పైన , పెట్రోల్ పైన , డిజిల్ పైన ధరలు పెంచుకుంటే పోతే ప్రజల ఎట్లా బతకాలని ప్రశ్నించారు . ధరల పెరుగుదల చూస్తుంటే సామాన్య ప్రజలకు కుటుంబ పోషణ బరువై అప్పుల పాలు కాక తప్పదని అన్నారు . ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలనలో అచ్చేదిన్ ఏమో గాని చచ్చేదినాలు వచ్చాయని అన్నారు .

## డా. బి అర్ అంబేద్కర్ జాతీయ అవార్డు కు బొట్ల రాజేశ్వర్ ఎంపిక





యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 9 (వార్త వేదిక సూర్య ): యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని జలా ల్పురం గ్రామ లైన్మెన్ గా పనిచేస్తున్న బొట్ల రాజేశ్వర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు 2026 సంవత్సరమునకు ఎంపికైనట్టు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ బొట్ల రాజేశ్వర్ ఒక ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ మరియు ఎస్సీ ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కొరకు హక్కుల సాధనలో భాగంగా ముందుండి అనేక కార్యక్రమాలు చేపట్టిన సందర్భంలో జూలై 12 తేదీన హైదరాబాదులో అవార్డు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూరు గ్రామానికి చెందిన తనకు ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా సెక్రెటరీగా ఉన్న బొట్ల రాజేశ్వర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలలో ఉన్న సాహిత్యాన్ని, వారి సమస్యలు పరిష్కరించడంలో ముందుకు తీసుకుపోతున్నందుకు గాను ఈ అవార్డు కు తనను రావడం చాలా సంతోషం ఉందని తెలిపారు. తమతో పని చేస్తున్న తోటి ఉద్యోగి బొట్ల రాజశేఖర్ కు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు రావడం పట్ల యాదాద్రి భువన గిరి జిల్లా ఉద్యోగస్తులు సామాజిక కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులు అధికారులు అనధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కోసం సమన్వయ సమావేశం నిర్వహణ



రామన్నపేట,జూన్ 9 (వార్త వేదిక సూర్య ): మంగళవారం రోజున రామన్నపేటలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాలులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించి సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం సీనియర్ సివిల్ జడ్జి-కమ్-చైర్మన్ మండల న్యాయ సేవల కమిటీ జి. సబిత అధ్యక్షతన జరిగింది. రాబోయే 20 జూన్ 2026 న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయుటకు అవసరమైన చర్యలు, రాజీ ద్వారా పరిష్కరించదగిన కేసులను గుర్తించడం, సంబంధిత పక్షాలకు అవగాహన కల్పించడం, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలు తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో తమ వివాదాలకు శాశ్వత పరిష్కారం పొందవచ్చని, సంబంధిత అధికారులు మరియు న్యాయవాదులు సిబ్బంది పూర్తి సహకారం అందించాలని సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత సూచించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష , అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వి. రత్న కుమారి , సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి డి. సత్తయ్య , ఎంఏ మజీద్ బార్ అధ్యక్షుడు, ఏజీపీ సుక్కా శ్రవణ్, న్యాయవాదులు పాల్గొన్నారు




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**